
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
www.andhrajyothy.com
నిర్మల్
బుధవారం 16 ఆగస్టు 2017



20

- అంతటా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు
- జిల్లాను సస్యశ్యామలం చేస్తాం
- ప్రణాళికాబద్ధంగా పలు అభివృద్ధి పథకాల అమలు
- జిల్లా సర్వతోముఖాభివృద్ధికి పునరంకితమవుదాం..
- జనవరి 18 నుంచి ఇంటింటికీ తాగునీరు
- స్వర్ణ ప్రాజెక్టు స్థిరీకరణకు రూ.15.96 కోట్లు మంజూరు
- సరస్వతీ కెనాల్‌కు రూ.49.30 కోట్లు
- దళిత మహిళలకు రూ.1776.31 లక్షలతో భూముల కొనుగోలు
- మంత్రి అల్లోల స్వాతంత్ర్య దినోత్సవ సందేశం

వివరాలు లోపలి పేజీల్లో



మాట్లాడుతున్న మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి

మువ్వన్నెల రెపరెపలు..



జిల్లా అంతటా మంగళవారం 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లాకేంద్రంలోని ఎన్‌టీఆర్ మినీ స్టేడియంలో ఏర్పాటు చేసిన సభలో మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జిల్లా సర్వతోముఖాభివృద్ధికి ప్రజలు, అధికారులు పునరంకితమైతే అన్ని రంగాల్లో సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుందని పిలుపునిచ్చారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో బంగారు తెలంగాణ కోసం సంక్షేమ పథకాలను సమర్ధవంతంగా అమలు చేస్తున్నామన్నారు. వేడుకల్లో చిన్నారుల నృత్యాలు ఆహూతులను ఆకట్టుకున్నాయి.

జాతీయ జెండాను ఎగురవేస్తున్న మంత్రి అల్లోల, పక్కన కలెక్టర్ ఇలంబరిది

కుభీర్‌లో 131 అడుగుల భారీ పతాకంతో విద్యార్థుల ప్రదర్శన

(ఆంధ్రజ్యోతి, నిర్మల్)

ఒక్క అవార్డూ రాకపాయే!

- ఉత్తమ ఉద్యోగుల రాష్ట్రస్థాయి జాబితాలో నిర్మల్ జిల్లా నుంచి ఒక్క ఉద్యోగికీ దక్కని అవకాశం



వివిధ జిల్లాల్లో ఆయా శాఖల్లో విధులు నిర్వహిస్తున్న వారిలో నుంచి రాష్ట్ర సర్కారు ఎంపిక చేసిన జాబితాలో జిల్లా నుంచి ఏ ఒక్క అధికారికి చోటు దక్కలేదు. అదే ఉమ్మడి జిల్లాలోని మిగతా మూడు జిల్లాల నుంచి 9మంది అధికారులకు రాష్ట్రస్థాయిలో అవార్డులు వరించడం గమనార్హం. వచ్చే ఏడాదైనా మన జిల్లా అధికారులు ఉత్తమ సేవలందించి అవార్డులు తేవాలని ఆశిద్దాం!!

9

మూడో పూజారిపై చర్యలు తీసుకోవాల్సిందే..

- బాసర ఆలయ ఈవోకు స్థానికుల ఫిర్యాదు



ఆలయ ఈవోకు వినతిపత్రం అందజేస్తున్న బాసర గ్రామస్థులు

3

మీజిల్స్, రుబెల్లా నివారణకు చర్యలు

- రేపటి నుంచి సెప్టెంబరు 23 వరకు టీకాల అందజేత
- 9నెలల నుంచి 15సంవత్సరాల చిన్నారులకు..
- పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ఆరోగ్యకేంద్రాల్లో టీకాలకు సన్నాహాలు

జిల్లావ్యాప్తంగా మీజిల్స్, రుబెల్లా నివారణకు టీకాల కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామని మంగళవారం భైంసాలోని డిప్యూటీ డీఎం అండ్ హెచ్‌వో కార్యాలయంలో వైద్య, ఆరోగ్య అధికారులు, సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. వ్యాధుల పట్ల అవగాహన, చైతన్యంతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని, వ్యాధులు రాకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని, వ్యాధి తొలిదశలోనే గుర్తించి చికిత్స చేయించుకోవాలని డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో డా.మురళీ కృష్ణ స్పష్టం చేశారు.



సరఫరా అయిన వ్యాక్సిన్ ఇదే..

9



ఎంపీ కవిత, తదితరులు





గోల్కొండ కోటలో వేడుకకు హాజరైన ప్రముఖులు

← జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్



ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్



రాజీవ్ శర్మ, సీపీ మహేందర్ రెడ్డి తదితరులు



వేదికపై ప్రసంగిస్తున్న సీఎం కేసీఆర్, చిత్రంలో డీజీపీ అనురాగ్ శర్మ, చీఫ్ సెక్రటరీ ఎస్‌పీ సింగ్



జెండా ఊంఛా రహే హమారా..

గోల్కొండలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

చారిత్రక గోల్కొండ కోటలో స్వాతంత్ర్య వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ముఖ్యమంత్రి కే. చంద్రశేఖరరావు జెండావిష్కరణ చేశారు. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, పలు విభాగాల అధిపతులు ఈ వేడుకకు హాజరయ్యారు.







గోల్కొండ కోటలో స్వాతంత్ర్య దినోత్సవానికి హాజరైన పలు విభాగాల అధిపతులు, ఎంపీలు జితేందర్ రెడ్డి, కేశవరావు, కేంద్ర మంత్రి దత్తాత్రేయ తదితరులు



విశిష్ట సేవా పురస్కారాలు సాధించిన ఐపీఎస్ అధికారులు సీవీ ఆనంద్, ప్రవీణ్‌కుమార్, వాకాటి కరుణ, ఎండీ షఫీవుల్లా, ఇతర అధికారులు





ఎర్రబెల్లి దయాకర్‌రావు, వినోద్, ఘంటా చక్రపాణి తదితరులు

నవభారత నిర్మాణం కోసం కృషి చేస్తాం

● ఆదిలాబాద్ నేతల ప్రతిజ్ఞ

(ఆంధ్రజ్యోతి, ఆదిలాబాద్)

నవభారత నిర్మాణం కోసం కృషి చేస్తామని జిల్లా నేతలు ప్రతిజ్ఞ చేశారు. మంగళవారం 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జడ్పీ కార్యాలయంలో జాతీయ జెండాను జడ్పీ ఛైర్‌పర్సన్ వి.శోభ సత్యనారాయణగౌడ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి హాజరైన పార్లమెంట్ సభ్యులు గేడం నగేష్ జిల్లా నేతలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1942 సంవత్సరంలో క్విట్ ఇండియా ఉద్యమ సమయంలో దేశ స్వాతంత్ర్యం కోసం సమరయోధులు ప్రతిజ్ఞ చేసి 1947లో దేశానికి స్వాతంత్ర్యాన్ని తీసుకొచ్చారని గుర్తు చేశారు. స్వచ్ఛభారత్ నిర్మాణానికి, పేదరికం లేని భారతదేశం కోసం అవినీతి రహిత దేశం కోసం ఉగ్రవాద, మతోన్మాద, కులరహిత భారతదేశం పాటు పడుతామని నేతలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మంత్రి జోగు రామన్న, ఎమ్మెల్యే రాథోడ్‌బాపురావ్, టీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి సత్యనారాయణగౌడ్, జడ్పీ సీఈవో జితేందర్‌రెడ్డి, కస్తాల ప్రేమల, మున్సిపల్ ఛైర్‌పర్సన్ మనీషా, ఆదిలాబాద్ ఎంపీపీ నైతం లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



ప్రతిజ్ఞ చేస్తున్న ఆదిలాబాద్ జిల్లా నాయకులు

అనుమానాస్పద స్థితిలో ఒకరి మృతి

బేల: ఆదిలాబాద్ జిల్లా బేల మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీకి చెందిన కాంబ్లే ఉత్తమ్(45) అనే రైతు సోమవారం రాత్రి అనుమానాస్పద స్థితిలో మృతి చెందినట్లు ఎస్సై కోల నరేష్‌కుమార్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం... సోమవారం ఉదయం రైతు ఎడ్లను మేపడానికి గ్రామ సమీపంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ పక్కన ఉన్న తన చేనులో వెళ్లాడు. సాయంత్రం కేవలం ఎడ్లు మాత్రమే ఇంటికి వెళ్లాయి. రైతు ఇంటికి రాకపోవడంతో కుటుంబీకులు ఆందోళనకు గురి అయ్యారు. హుటాహుటిన కుటుంబ సభ్యులు వెతకడానికి వెళ్లారు. సమారు రాత్రి 8 గంటల సమయంలో తన సొంత చేనులోని రోడ్డు పక్కన గొంతు, తలకు తీవ్ర గాయాలతో అనుమానాస్పద స్థితిలో మృతి చెంది కనిపించాడు. ఈ విషయాన్ని గమనించి కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి ఎస్సై చేరుకొని పరిశీలించారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని జిల్లా కేంద్రంలోని రిమ్స్‌కు తరలించారు. కొడుకు కాంబ్లే దమ్మపాల్ ఎస్సైకు ఫిర్యాదు చేశారు.

విద్యుదాఘాతంతో రైతు మృతి



రోదిస్తున్న కుటుంబసభ్యులు

ఖానాపూర్‌రూరల్ : నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని సత్తన్‌పల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని తేజ్యా నాయక్ తాండకు చెందిన కొర్రె లక్ష్మణ్ (35) మంగళవారం సాయంత్రం పంట చేనులో సాగునీరు పారించేందుకు విద్యుత్ మోటార్‌ను పెట్టే సమయంలో విద్యుదాఘాతంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు జూన్ నెలలో దుబాయ్ దేశం నుంచి స్వగ్రామానికి వచ్చాడు. తనకున్న రెండు ఎకరాల పొలంలో మొక్కజొన్న పంటను వేసుకొని సాగు చేస్తున్నాడు. ప్రతీరోజు పంట చేనుకు వెళ్లి కాపలా కాస్తున్నాడు. యధావిధిగా చేనుకు వెళ్లి మొక్క జొన్నకు నీరు పెట్టేందుకు మోటర్ ఆన్ చేసే క్రమంలో విద్యుదాఘాతానికి గురైయ్యాడు. చుట్టూ పక్కల వారు గమనించి వచ్చే సరికి అప్పటికే మృతి చెందాడు. మృతునికి అప్పులు దాదాపు రూ. లక్షకుపైగా ఉన్నాయని కుటుంబసభ్యులు తెలిపారు. మృతుడికి భార్య సరోజ, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వినయ్ కుమార్ తెలిపారు.

ఎమ్మెల్యే పరామర్శ...

విద్యుదాఘాతంతో రైతు మృతి చెందిన విషయం తెలియగానే ఎమ్మెల్యే రేఖా నాయక్ సంఘటన స్థలానికి వెళ్లి కుటుంభీకులను పరామర్శించారు.

బాసర మూడో పూజారిపై చర్యలు తీసుకోవాలి

● ఆలయ ఈవోకు గ్రామస్థుల ఫిర్యాదు
● విచారణ చేపట్టిన పోలీసులు

బాసర: నల్గొండ జిల్లా దేవరకొండలో బాసర సరస్వతీ ఆలయం నుంచి విగ్రహాన్ని తీసుకువెళ్లి పూజలు నిర్వహించిన ఆలయ మూడో పూజారి విశ్వజిత్‌పై కూడా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు ఆలయ అధికారులకు వినతిపత్రం సమర్పించారు. 'ఆంధ్రజ్యోతి' మెయిన్‌లో పూజలు నిర్వహించిన మూడో పూజారి అనే కథనం ప్రచురితం కావడంతో ఆయన పాత్ర వెలుగులోకి వచ్చింది. దీంతో గ్రామస్థులు సోమవారం ఆలయ కార్యాలయానికి చేరుకొని నిరసన తెలిపారు. ఆలయ ఈవో సుధాకర్ రెడ్డికి వెంటనే ఇద్దరు పండితులను సస్పెండ్‌చేసి కేసు నమోదు చేసినట్లుగానే మూడో పూజారిపై కూడా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనకు సంబంధించి నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఆలయ అధికారులపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. మూడో పూజారి పాత్రపై ఇప్పటికే దేవాదాయ శాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్ళినట్లు వారి నుంచి ఆదేశాలు రాగానే తదుపరి చర్యలు తీసుకోనున్నట్లు ఆలయ ఈవో గ్రామస్థులకు తెలిపారు.



స్వీపర్ సుశీలను విచారిస్తున్న ఏఎస్సై

● పోలీసుల విచారణ..

నల్గొండ జిల్లా దేవరకొండలో బాసర సరస్వతీ ఆలయ పండితులు పూజలు నిర్వహించిన ఘటనలో మంగళవారం పోలీసులు విచారణ చేపట్టారు. ఏఎస్ఐ నర్సయ్య ఆలయానికి వచ్చి ఫిర్యాదులో పేర్కొన్న సాక్షుల నుంచి వివరాలు సేకరించారు. గత నెల 26వ తేదీన విగ్రహం తీసుకువెళ్లిన సమయంలో తాను ఆలయ ప్రాంగణంలో పర్యవేక్షిస్తున్నందున గమనించలేక పోయినట్లు ఆలయ ఇన్‌స్పెక్టర్ శివరాజ్ స్టేట్‌మెంట్ ఇచ్చినట్లు సమాచారం. ఇదే విధంగా ఆ సమయంలో భోజనానికి వెళ్లానాని తనకేమీ తెలియదని స్వీపర్ సుశీల పోలీసులకు చెప్పినట్లు తెలిసింది. ఈ ఘటనలో సాక్షులుగా ఉన్న మరో ఇద్దరు సెక్యూరిటీగార్డుల స్టేట్‌మెంట్‌లను పోలీసులు రికార్డు చేశారు. గత నెల 28వ తేదీన దేవరకొండలో పూజలు నిర్వహించిన ఘటనలో ఆలయ అధికారులు ఈనెల 9వ తేదీన స్థానిక పోలీస్ స్టేషన్‌లో విగ్రహం కనిపించకుండా పోయిందని ఫిర్యాదు చేశారు. దీనిపై ఆలయ ప్రధాన అర్చకులు సంజీవ్ మహారాజ్, రుత్వికుడు ప్రణవ్‌కుమార్‌లపై పలు సెక్షన్‌ల కింద కేసు నమోదయింది.

మత్తు ఇంజక్షన్‌తో వైద్య విద్యార్థిని ఆత్మహత్య

ముథోల్ : నిర్మల్ జిల్లా ముథోల్ మండల కేంద్రమైన ముథోల్‌లోని మహాలక్ష్మీ కాలనీకి చెందిన డి. సవిత(26) అనే వైద్య విద్యార్థిని మంగళవారం ఆత్మహత్య చేసుకుంది. దీంతో ఆ కుటుంబంలో విషాధం నెలకొంది. ముథోల్ ఎస్సై శ్రీనివాస్ కథనం ప్రకారం మృతురాలు హైదరాబాద్‌లోని ఉస్మానియా మెడికల్ కళాశాలలో పీజీ చదువుతుంది. గత మూడు రోజుల కిందట ఇంటికి వచ్చింది. మంగళవారం తమ ఇంటిలోని ఒక గదిలో వైద్య విద్యార్థిని సవిత మత్తు ఇంజక్షన్ తీసుకుని అపస్మారక స్థితిలోకి పోయింది. ఈ విషయాన్ని గమనించిన కుటుంబ సభ్యులు హుటహుటిన భైంసా ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు ఆరోగ్య పరీక్షలు నిర్వహించగా అప్పటికే మృతి చెందింది. సెలవులకు ఇంటికి వచ్చి ఆత్మహత్మకు పాల్పడాన్ని కుటుంబ సభ్యులు జీర్ణించుకోలేక పోతున్నారు. మృతి గల కారణాలు మాత్రం తెలియరావడం లేదు. కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై శ్రీనివాస్ తెలిపారు.



సవిత (ఫైల్)

'సీఎం కేసీఆర్ వల్లే మహిళలకు గుర్తింపు'

ఆదిలాబాద్‌టౌన్: గత ప్రభుత్వాలు మహిళలను అడుగున పడేశాయని, రాష్ట్రంలో సీఎం కేసీఆర్ వల్ల మహిళలకు ప్రత్యేక గుర్తింపు లభించిందని రాష్ట్ర మంత్రి జోగురామన్న అన్నారు. మంగళవారం స్థానిక గజిటెడ్ నెంబర్ 1 పాఠశాలలో తెలంగాణ మహిళ వెల్ఫేర్ సొసైటీ కార్యాలయ ప్రారంభోత్సవానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మహిళల కోసం వెయ్యి రూపాయలు జీవనభృతి అందించిన ఘనత సీఎం కేసీఆర్‌దేనన్నారు.

మలేషియాలో బొప్పారం వాసి మృతి

● నేడు స్వగ్రామం చేరనున్న మృతదేహం

సోన్ : నిర్మల్ జిల్లా సోన్ మండలంలోని బొప్పారం గ్రామానికి చెందిన శివరాత్రి ఎర్రన్న (42) మలేషియాలో గత మూడు రోజుల క్రితం మృతి చెందాడు. కుటుంబ సభ్యుల అభ్యర్థన మేరకు మృతదేహాన్ని తెప్పించేందుకు అధికారులు కృషి చేశారు. బుధవారం స్వగ్రామమైన బొప్పారంకు ఎర్రన్న మృతదేహం చేరనుంది. ఆయన మృతి పట్ల కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు.

'పిల్లలకు తప్పని సరిగా రూబెల్ల టీకాలు వేయించాలి'

కడెం : తట్టు, రూబెల్లా వ్యాధుల నివారణ కోసం 9 నెలల పిల్లల నుండి 15 సంవత్సరాల పిల్లలకు తప్పక టీకాలు వేయించాలని ఎంపీడీవో విలాస్ కుమార్, డాక్టర్ మానస అన్నారు. మండల కేంద్రమైన కడెంలో మంగళవారం టీకాల పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మానస మాట్లాడుతూ తట్టు, రూబెల్లా వ్యాధులు ప్రాణాంతక వ్యాధులని తప్పక పిల్లలకు టీకాలు వేయించాలన్నారు. గర్భంతో ఉన్నప్పుడు వ్యాధి సోకితే పిల్లలకు గుండె సంబంధిత వ్యాధులు, అంధత్వం వస్తుందన్నారు. ఆగస్టు 17 నుంచి సెప్టెంబర్ 25 వరకు చేపట్టే టీకాలా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. 9 నెలల నుంచి 15 సంవత్సరాల పిల్లలకు టీకాలు వేయలని సూచించారు. తల్లిదండ్రులు బాధ్యతగా ప్రతీ బిడ్డకు టీకా వేయించి వ్యాధుల నివారణకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ గోపాల్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మునిపెల్లిలో ద్విచక్రవాహనం చోరీ

లక్ష్మణచాంద : నిర్మల్ జిల్లా లక్ష్మణచాంద మండలంలోని మునిపెల్లి గ్రామంలో ద్విచక్రవాహనం చోరీకి గురైన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం.. గురాల రాజారెడ్డి అనే రైతు తన ఇంటి ముందు బైక్‌ను పార్కింగ్ చేసి యూరియా బస్తా తీసుకొద్దామని ఇంట్లోకి వెళ్లాడు. తిరిగి బయటకి వచ్చే సమయానికి బైక్ కనబడకుండా పోయింది. గ్రామంలో వెతికనప్పటికీ ఆచూకీ లభించలేదు. దీంతో పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. చోరీకి గురైన బైక్ ఇటీవలే కొనుగోలు చేయబడింది. ఈ బైక్‌ను టీఎస్18 0985 అనే నంబరుతో రిజిస్ట్రేషన్ చేయించినట్లు బాధితుడు తెలిపాడు.

'విద్యార్థులు క్రమశిక్షణను అలవర్చుకోవాలి'

సోన్: మండలంలోని పాక్‌పట్ల పాఠశాల విద్యార్థులకు ఉపాధ్యాయుడు మిట్టపల్లి నర్సయ్య తన తండ్రి జ్ఞాపకార్థం స్కూల్ బ్యాగులు, దుస్తులను మంగళవారం అందజేశారు. పదవ తరగతిలో స్కూల్ టాపర్‌గా నిలిచిన దైవకృపకు నగదు ప్రోత్సాహకం అందించారు. విద్యార్థులు క్రమశిక్షణను అలవర్చుకోవాలని ఉపాధ్యాయుడు సూచించారు. ఈ కార్య క్రమంలో ఎంపీటీసీ బోర పుష్ప, సర్పంచ్ లక్ష్మి శ్రీనివాస్, యంఈవో సురేష్, డాక్టర్ రమేష్, గోపీ గౌడ్‌తో పాటు వీడీసీ సభ్యులు తదితరులున్నారు

జయహో..


ఖానాపూర్‌లో శోభాయాత్ర నిర్వహిస్తున్న చిన్నారులు

నిర్మల్‌టౌన్: జిల్లా కేంద్రంలోని పలు ప్రాంతాల్లో మంగళవారం 71వ స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయా ప్రాంతాల ప్రజలు రంగ వల్లికలతో జెండా పరిసరాలను అలంకరించి పతాకావిష్కరణ చేశారు. నిర్మల్ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి పతాకావిష్కరణ గావించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ త్రియంబకేశ్వర్ రావు, డిఈ సంతోష్, వైస్ చైర్మన్ అజీంబిన్ యాహియా, బీజేపీ నాయకులు తదితరులున్నారు.

● టీఎన్‌జీవో భవన్‌లో..

టీఎన్‌జీవో భవన్‌లో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అధ్యక్షుడు అమర్‌నాథ్ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మోహన్ రెడ్డి, అశోక్, రాజ్ కుమార్, కిషన్ కుమార్, నర్సయ్య, శ్రీకాంత్, రమణ, శ్రీనివాస్, శివ కుమార్, రాజేంధర్ తదితరులున్నారు.

● లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో...

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్వాతంత్య దినోత్సవం సందర్భంగా అధ్యక్షుడు రవి కుమార్‌రెడ్డి పతాకావిష్కరణ గావించారు. ఈ కార్యక్రమంలో శాంతిలాల్ పటేల్, గంగారెడ్డి, ప్రసాద్ అగర్వాల్, దీరజ్‌లాల్‌షా, నవీద్ హైమద్, చంద్రమోహన్ రెడ్డి, లింగాగౌడ్, నేరేళ్ళ హన్మంతు ఉన్నారు.

● ఎస్టీయూ ఆధ్వర్యంలో..

ఎస్టీయూ సంఘ ప్రధాన కార్యదర్శి జుట్టు గజేంధర్ సంఘ భవనంలో పతాకావిష్కరణ చేశారు. సంఘ సభ్యులు సిరాజొద్దిన్. లక్ష్మణ్, ఇర్ఫాన్‌శేక్, రాము, లక్ష్మి నారాయణ తదితరులున్నారు.

● టీడీపీ ఆధ్వర్యంలో...

టీడీపీ ఆధ్వర్యంలో పట్టణంలోని ఎన్‌టీఆర్ విగ్రహం వద్ద జాతీయ జెండాను జిల్లా అధ్యక్షుడు లోలం శ్యాంసుంధర్ జెండాను ఆవిష్కరించారు. నాయకులు భూషణ్ రెడ్డి, గంగ్రత్ రమేష్, పూదరి నరహరి, సభాకలీం, భీంరెడ్డి, మహబూబ్, శ్రీకాంత్, షౌకత్, శ్రీనివాస్ గౌడ్, బాబురావు తదితరులున్నారు.

● సెయింట్ థామస్ స్కూల్..

పట్టణంలోని సెయింట్ థామస్ స్కూల్‌లో ప్రిన్సిపాల్ పాల్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జోసేఫ్, జేమ్స్, దయానంద్, విద్యార్థులు పాల్గొన్నారు.

దిలావర్‌పూర్: మండలంలో 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పాల్దె లక్ష్మి, మండల రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ నర్సయ్య, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ ఎండి ఆసిఫ్, ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ వేదకుమార్ పశువైద్యశాలలో డాక్టర్ నందకుమార్, పీఎసీఎస్ లో చైర్మన్ గడ్డం ఇంద్రకరణ్ రెడ్డి, గ్రంథాల యంలో గ్రంథాలయాధికారి సంజీవ్ రెడ్డి, జాతీయ విగ్రహాల ముందు యువజన సంఘాల అధ్యక్షులు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ అలెగ్జాండర్, ఆయా గ్రామాల్లోని పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, గ్రామ పంచాయితీల్లో సర్పంచ్‌లు త్రివర్ణ పతకాన్ని ఎగురవేశారు.

పెంబి: 71వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని మండల వాసులు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ నూనె ప్రభాకర్, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ సంజీవ్ కుమార్, పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ రమేష్, ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఎంఈవో రాంచంధర్, ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుడు వేదవ్యాస్, ఏఓ వినోద్‌లతో పాటు, పాఠశాలలో, అంగన్‌వాడీ కేంద్రాలలో త్రివర్ణ పతకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమాలల్లో టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పుప్పాల శంకర్, మాజీ ఎంపీపీ సల్లా రామేశ్వర్ రెడ్డి, ఉప సర్పంచ్ గాండ్ల శంకర్, ఎంపీటీసీలు అస్వాక్, రాజేంధర్, బీజేపీ మండల శంకర్, మోహన్ రెడ్డి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శత్తుగన్, వీఆర్వో రాజేంధర్, రమేష్, స్వామి, దేవెందర్, ఏఎస్ఐ జెవంత్, లయాన్స్ యూత్ అధ్యక్షుడు సురేష్ తదితరులు ఉన్నారు.

ఖానాపూర్ రూరల్: మండలంలోని ఆయ గ్రామాల్లో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంగళవారం మువ్వన్నెల జెండాను రెపరెపలాడింది. సత్తన్‌పెల్లి సహకారసంఘం కార్యాలయంలో చైర్మన్ నర్సారెడ్డి, దిలావర్‌పూర్ పాత ఎల్లాపూర్, బాదన్‌కుర్తి, బీర్నంది, తదితర గ్రామాల్లో యువజన సంఘాలు, ఆయా పార్టీల నాయకులు జెండా ఎగురవేసి, ర్యాలీ నిర్వహించారు.

లక్ష్మణచాంద: 71వ స్వాత్రతంత్య దినోత్సవాన్ని మండలంలో ఘనంగా నిర్వ హించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ గుజ్జారి కౌసల్య గణేష్, తహసీల్దార్ కార్యాల యంలో తహసీల్దార్ నారాయణ, పీఏసీఎస్ కార్యాయంలో అధ్యక్షురాలు సుమలతా ముత్యం రెడ్డి, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ మహేంధర్ రెడ్డి, జూనియర్, డిగ్రీ కళాశాలలో అధ్యక్షుడు వెంక ట్రాం రెడ్డి, ఐకెపి కార్యాలయంలో అధ్యక్షురాలు లక్ష్మిలు మువ్వన్నెల జెండా ఎగురవేసి గౌరవ వందనం సమర్పించారు. భారతమాతాకీ జై, ఇండియా జిందాబాద్ విద్యార్థులు ర్యాలీ చేపట్టారు. పాఠశాలల్లో చేసిన సాంస్కృతిక కార్య క్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ అడ్వాల పద్మ రమేష్, వైస్ ఎంపీపీ కొంద్ర లక్ష్మినరేష్ రెడ్డి, ఎంపీడీవో శకుతల, ఈ వోపీర్డీ వనజ, స్థానిక సర్పంచులు, ఎంపీటీ సీ లు, టీఆర్ఎస్ జిల్లా నాయకులు రమేష్, శ్రీ ను, జహీర్, గణేష్, పోశెట్టి, మల్లయ్య పాల్గొ న్నారు.

నిర్మల్‌కల్చరల్: నిర్మల్ డీఎస్పీ కార్యాలయంలో 71వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని డీఎస్పీ మనోహర్ రెడ్డి పతాకావిష్కరణ చేశారు. విధి నిర్వహణలో పోలీసులు మరింత కీలకంగా వ్యవహరించాలని డీఎస్పీ అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐలు జాన్ ది వాకర్, జీవన్ రెడ్డి, ఎస్ఐలు కిరణ్‌కుమార్, మల్లేష్, చంద్రశేఖర్, సునీల్ కుమార్ తదితరులున్నారు.

మామడ: మండల కేంద్రం మామడతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో గురువారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రామస్వామి, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ జాతీయ జెండాను ఆవిష్కరించారు.


కడెం: మండలంలోని అన్ని గ్రామాలల్లో పంద్రాగస్టు వేడుకలను ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ నర్సయ్య మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ భుక్య అమ్మి, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ బాలకృష్ణ, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో సంధ్యరాణి, ఇరిగేషన్, కార్యాలయంలో ఈఈ వెంకటేశ్వర్లు, ఐకేపీ కార్యాలయంలో ఏపీఎం వనజ, అటవీశాఖ కార్యాలయంలో ఎఫ్ఆర్ఓ రమేష్ రాథోడ్, గ్రామపంచాయతీలో సర్పంచ్ చిన్నయ్య టీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సతీష్ రెడ్డి, బీజేపీ ఆధ్వర్యంలో రవీందర్ గౌడ్‌లో జాతీయ జెండాను ఎగురవేశారు.

ఖానాపూర్: మండల కేంద్రంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాల విద్యార్థులు ఖానాపూర్ పుర వీధుల గుండా శోభాయాత్రను నిర్వహించారు. చిన్నారులు వేసిన స్వాతంత్ర్య సమరయోధులు, భరతమాత వేశాధారణలు ఆకట్టుకున్నాయి. ప్రభుత్వ కార్యాలయాలల్లో, ప్రైవేట్ విద్యాసంస్థల్లో, యువజన సంఘాల ఆధ్వర్యంలో, కుల సంఘాల ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఎగుర వేసారు. ఖానాపూర్‌లో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఎమ్మెల్యే అజ్మీరా రేఖానాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎంపీపీ కార్యాలయంలో ఎంపీపీ ఆకు శోభారాణి, మార్కెట్ కార్యాలయంలో ఏఎంసీ చైర్మన్ సక్కారాం శ్రీనివాస్, పీఏసీఎస్ కార్యాలయంలో చైర్మన్ ఆకుల వెంకాగౌడ్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ నరేందర్, ప్రభుత్వాసుపత్రిలో డాక్టర్ అరవింద్, పోలీస్ స్టేషన్‌లో సీఐ పెద్దన్న కుమార్, ఐసీడీఎస్ కార్యాలయంలో సీడీపివో విజయలక్ష్మీ, అటవీరేంజ్ కార్యాలయంలో ఎఫ్ఆర్వో జైపాల్ రెడ్డి, సబ్‌రిజిష్టార్ కార్యాలయంలో ఎస్ఆర్వో మహేంధర్ రెడ్డి, పంచాయితీ రాజ్ కార్యాలయంలో డీఈఈ శంకరయ్య, విద్యుత్ సబ్‌స్టేషన్‌లో ఏఈ గంగాజనార్ధన్, ఎస్‌బీఐలో మేనేజర్ రాఘవేంద్రన్, గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ నేరెళ్ల సత్యనారాయణ, టీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ చౌక్‌లో ఆ పార్టీ మండలాధ్యక్షుడు బక్కశెట్టి కిషోర్, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజీవ్‌చౌక్‌లో ఖానాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ దొనికెని దయానంద్, బీజేపీ ఆధ్వర్యంలో జగన్నాధ్‌చౌక్‌లో బీజేపీ మండలాధ్యక్షుడు పడాల రాజశేఖర్ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు.


గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న మున్సిపల్ చైర్మన్

● ఎంపీపీ కార్యాలయంలో ప్రతిజ్ఞ..

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎంపీపీ కార్యాలయంలోఉగ్రవాదాన్ని నిర్మూలించాలని ప్రతిజ్ఞ నిర్వహించారు. ప్రతీ ఒక్కరు స్వేచ్ఛా భారత్‌ను సాధించేందుకు కృషి చేయాలని, దేశ సమగ్రతను కాపాడేందుకు ప్రతీ ఒక్కరు ముందుండాలని ఎంపీపీ ఆకుల శోభారాణి పిలుపునిచ్చారు.


ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల నృత్యాలు


పతాకావిష్కరణ చేస్తున్న డీఎస్పీ మనోహర్ రెడ్డి


ఖానాపూర్ వ్యవసాయ మార్కెట్ యార్డులో జెండా ఎగుర వేస్తున్న చైర్మన్


ఎంపీపీ కార్యాలయంలో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

పేద విద్యార్థులకు లయన్స్ యూత్ సభ్యుల చేయూత

పెంబి: చదువులో రాణించి ఉన్నతమైన శిఖరాలను అధిరోహించాలని లయన్స్ యూత్ అధ్యక్షుడు సురేష్ అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పేద విద్యార్థులకు లయన్స్ యూత్ ఆధ్వర్యంలో ఆర్థిక సహ యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నూనె ప్రభా కర్, ఎంఈవో రాంచందర్, ఏవో వినోద్, ఎస్ఎంసీ చైర్మన్‌లు నర్సయ్య, ఖాన్, వీఆర్వో రాజేంధర్, ఉపాధ్యాయులు, నాయకులు, విద్యార్థులు, లయన్స్ యూత్ సభ్యులు నరేష్, రాజేంధర్, రాకేష్, శ్రీకాంత్, తదితరులు ఉన్నారు.

'చదువుల్లో రాణించి ఉన్నత స్థాయికి చేరుకోవాలి'



విద్యార్థులకు పుస్తకాలను అందిస్తున్న దేవేందర్

నిర్మల్‌రూరల్: మండలంలోని వెంకటాపూర్ గ్రామంలోని యూపీఎస్ విద్యార్థులకు కొరిపల్లి దేవేందర్‌రెడ్డి తన తల్లి కమలమ్మ జ్ఞాపకార్థం మంగళవారం పుస్తకాలు, స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు. స్వాతంత్ర్యం సాధించిన తీరును విద్యార్థులకు దేవేందర్‌రెడ్డి వివరించారు. గ్రామీణ విద్యార్థులు చదువుల్లో రాణించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మి నారాయణ రెడ్డి, టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ముత్యంరెడ్డి, కొరిపల్లి వంశీ తదితరులున్నారు.

కస్తూర్బా విద్యార్థికి మంత్రిచే ప్రశంసాపత్రం



మంత్రి చేతుల మీదుగ ప్రశంసా పత్రం అందుకుంటున్న కావేరి

లక్ష్మణచాంద: కస్తూర్భా పాఠశాల విద్యార్థిని జే.కావేరికి మంత్రి అల్లోల్ల ఇంద్రకరణ్‌రెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకుంది. తట్టు, రూబెల్లా వ్యాధులపై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో కావేరి జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచింది. స్వాతంత్ర్య ఉత్సవాల్లో ఈ ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ కార్యాక్రమంలో కస్తూర్భా ప్రత్యేక అధికారిణి నవిత ఉన్నారు.

పర్యావరణ పరిరక్షణకు పాటుపడతాం : ఎంపీడీవో

లక్ష్మణచాంద: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో 'స్వచ్ఛ భారత్ పరిశుభ్రత' ఎంపీడీవో శకుంతల ప్రతిజ్ఞ చేయించారు. పర్యావరణ పరిరక్షణకు పాటుపడతామని, దేశం ఔన్నత్యాన్ని, కుల, మత రహిత సమాజ నిర్మాణంలో పాలుపంచుకుంటానని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుజ్జారి కౌసల్య గణేష్, జడ్పీటీసీ అడ్వాల పద్మ రమేష్, వైస్ ఎంపీపీ కొండ్ర లక్ష్మి, నరేష్ రెడ్డి, ఎంపీడీవో శకుంతల, తహసీల్దార్ నారాయణ, ఏపీవో దివ్య, ఈవోపీర్డీ వనజ, సూపరింటెండెంట్ సరోజ, ఏఈ (పీఆర్) సురేంధర్‌రెడ్డి వైద్యాధికారులు సురేష్, రవీందర్, సర్పంచ్ బి. నారాయణ, ఎంపీటీసీలు లక్కల గంగయ్య, మొగ్గం ప్రభాకర్, కో అప్షన్ మెంబర్ జహీరోద్దిన్ తదితరులున్నారు.

బంజార సంస్కృతిని కాపాడాలి : అమర్ సింగ్ తిలావత్

మామడ: బంజార హక్కులను, సంస్కృతిని కాపాడాలని మాజీ మంత్రి బంజార జాతీయ అధ్యక్షుడు అమర్ సింగ్ తిలావత్ అన్నారు. మంగళ వారం లింగాపూర్ గ్రామంలో ఏకలవ్య యూత్ ఆధ్వర్యంలో బంజారాలు నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅథితిగా హాజరై మాట్లాడుతూ బంజారాలు ఐక్యంగా ఉండి హక్కుల కోసం పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు హిమబిందు, వకీల్, ఎంపీటీసీ అన్వర్, నాయకులు, వేంకటరమణ, ధరమ్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

'పది'లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రోత్సాహం

కడెం: పాత మద్దిపడగ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో పదిలో ప్రతిభ కనభరచిన జె. మహేష్. కె. మహేష్, శ్రీకాంత్ విద్యార్థులకు మాజీ ఎంపీపీ స్వామిదాస్ రూ.10 వేలను ప్రోత్సాహకంగా అందజేశారు. పాఠశాలకు రూ.25వేల విలువగల కంప్యూటర్‌ను అందజేశారు. విద్యార్థులు మనస్సుపెట్టి చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని ఆయన అన్నారు. అలాగే సర్పంచ్ ప్రవీణ్ పాఠశాలలో డీజిటల్ క్లాస్ కోసం తనవంతుగా ఇన్వెర్టర్ అందజేస్తానని హామీ ఇచ్చారు.

విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ

ఖానాపూర్: మండల కేంద్రంలోని గాంధీనగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం ఖానాపూర్‌కు చెందిన కెనడ రాయబార కార్యాలయ విశ్రాంత ఉద్యోగి తూప్రాన్ సంపత్ కుమార్ విద్యార్థులకు డిజిటల్ విద్య అందించాలన్న ఉద్దేశ్యంతో ట్యాబ్‌లను పంపిణీ చేశారు. తరగతుల పాఠ్యాంశాల వారిగా పొందుపరిచి ఉన్నాయన్నారు.

ప్రభుత్వ ఉద్యోగులకు అవార్డుల ప్రధానం

నిర్మల్‌కల్చరల్: నిర్మల్ జిల్లాలోని పలు శాఖల్లో పని చేస్తున్న అధికారులకు, ఉద్యోగులకు 71వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాష్ట్ర మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి జిల్లా కలెక్టర్ ఇలంబరిది, ఎస్పీ విష్ణు వారియర్, జేసీ శివలింగయ్య, మున్సిపల్ చైర్మన్ ప్రోత్సహక అవార్డులను అవార్డులను అందజేశారు.

రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌లో...

రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌కు చెందిన డీఆర్‌వో జి. నగేష్, నిర్మల్ అర్బన్ తహసీల్దార్, జి. శంకర్, ముథోల్ ఎంఈర్‌వో సత్యనారాయణ, బాసర తహసీల్దార్ రమణ, భైంసా వీఆర్‌వో సిహెచ్ నారాయణ, నిర్మల్ జూనియర్ అసిస్టెంట్ కిరణ్మయి, వెంకటాపూర్ వీఆర్ఓ రమణలు ప్రోత్సహక అవార్డులను అందుకున్నారు.

● కోర్టు సిబ్బంది..

నిర్మల్ కోర్టులో పని చేస్తున్న జూనియర్ సూపరింటెండెంట్ ఎల్. సునిత, ఫీల్డ్ అసిస్టెంట్ ఎ. లక్ష్మణ్‌రావు, జూనియర్ అసిస్టెంట్ నర్సవ్వ, భైంసా కోర్టుకు చెందిన స్టెనో సిహేచ్ గుణవంత్‌రావు, జూనియర్ అసిస్టెంట్ సయ్యద్ ఆలీ, ప్రాసెస్ సర్వస్ సి. రవి, నిర్మల్‌కు చెందిన న్యాయవాది అశోక్, భైంసాకు చెందిన రికార్డు అసిస్టెంట్ వనజలు ప్రోత్సహక అవార్డులు అందుకున్నారు.

● జడ్పీ సిబ్బంది..

కుంటాల ఎంపీడీఓ బి. శ్రీనివాస్‌రావు, మామడ సూపరింటెండెంట్ లింబాద్రి, కుభీర్ సీనియర్ అసిస్టెంట్ మోహన్‌సింగ్, ముథోల్ జూనియర్ అసిస్టెంట్ గంగాభూషణ్‌లు అవార్డు అందుకున్నారు. బీసీ సంక్షేమ శాఖ భైంసా హాస్టల్ వెల్ఫేర్ అధికారిణి వాణిశ్రీ, నిర్మల్ డాటా ఎంట్రీ ఆపరేటర్ రవి కుమార్ అవార్డులను పొందారు.

● ఇతర శాఖల సంబంధించిన అధికారులు..

పశు సంవర్ధక శాఖ నిర్మల్ అధికారి జాఫర్ హైమద్, అటవీ శాఖ నిర్మల్ డిఎఫ్ఓ దామోదర్ రెడ్డి, రోడ్లు భవనాల శాఖ నిర్మల్ డివిజన్ ఈఈ సిహెచ్ శ్రీనివాస్‌రావు, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ జూనియర్ లెక్చలర్ భైంసా యండి ఫర్యాహుం డాలిఖాన్, నిర్మల్ జూనియర్ అసిస్టెంట్ అనిల్ కుమార్, పరిశ్రమల శాఖకు చెందిన జూనియర్ అసిస్టెంట్ జగ్గ రథన్ రాజ్, సివిల్ సప్లయ్ శాఖకు చెందిన ముథోల్ డిప్యూటీ తహసీల్దార్ సిహెచ్. సత్యనారాయణరావు, కడెం డిప్యూటీ తహసీల్దార్ ఈఎన్ఎఫ్ యంఎ ఆలీం, జూనియర్ అసిస్టెంట్ పి. వెంకట రమణ, ఎస్సీ కార్పోరేషన్‌కు చెందిన సెక్షన్ అసిస్టెంట్ చంద్రమణి, సబ్‌స్టాఫ్ ఎన్. స్వామి, ట్రైబల్ వెల్ఫేర్ శాఖ నుంచి పిజిహెచ్‌యం అంబారావు, హస్టల్ వెల్ఫేర్ అదికారి నిర్మల్ కిష్టారెడ్డి, ఆరోగ్య శ్రీ శాఖ నుంచి ఆరోగ్య మిత్ర కుంటాల పిహెచ్‌సి కారేం అనసూయ, వెల్మల్ బొప్పారం ఆరోగ్య మిత్ర కేశెట్టి రజిత, రోడ్లు భవనాల శాఖ నుంచి బాబు సునీల్ కుమార్ ఎగ్గిక్యూటివ్ ఇంజనీర్ నిర్మల్ డివిజన్, వి. అశోక్ కుమార్ డిప్యూటీ ఈఈ ఆర్ అండ్ బి నిర్మల్, జి. శ్రీకాంత్ ఆఫీస్ సబ్ ఆర్డీనేట్ నిర్మల్, ప్లానింగ్ శాఖ నుంచి గంగారెడ్డి డిప్యూటీ ఎస్ఓ, సాయన్న యంపిఎస్ఓ, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ జె. గంగాధర్ డిప్యూటీ ఈఈ భైంసా సబ్ డివిజన్, షరీఫ్ ఉల్ హసన్ ఎఈ భైంసా, ఎస్ అండ్ ఎల్ఆర్ శాఖ నుంచి డిప్యూటీ ఐఓఎస్ నిర్మల్ శేషరావు, ప్రదీఫ్ కుమార్ గ్రేడ్ - 2, వాణిజ్య పన్నుల శాఖ నుంచి డి సాయికిరణ్ జూనియర్ అసిస్టెంట్, ఆర్ . హరి చరణ్ జూనియర్ అసిస్టెంట్, జైళ్ళ శాఖ నుంచి బాలయ్య హెడ్ వార్డర్, యు. రమేష్ వార్డర్, నీటి పారుదల శాఖ నుంచి ఆర్. విఠల్ టెక్నికల్ అదికారి, ఎస్. మోహన్ రెడ్డి ఎస్ఎ, మిషన్ భగీరథ నుంచి యం.అంజన్ కుమార్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, కె. ఆధిత్య అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సివిల్ సప్లయ్ కార్పోరేషన్ నుంచి సిహెచ్ సుధాకర్ ఎమ్మెల్యేస్ పాయింట్ నిర్మల్, అఖిలేష్ కుమార్ ఎమ్మెల్యేస్ పాయింట్ నిర్మల్, 108 శాఖ నుంచి బి. నగేష్ ఈయంటి, టి. వెంకటేశ్వర్‌రావు ఫైలట్, రవాణా శాఖ నుంచి యంవిఐ నిర్మల్ అజయ్ కుమార్ రెడ్డి, రాంచంధర్ యంవిఐ చెక్‌పోస్టు భైంసా, ఆయుష్ శాఖ నుంచి మెడికల్ అధికారి పి. రవీంధర్ రెడ్డి, ఎస్. శ్రీనివాస్ (స్వీపర్, నిర్మల్), అటవీ శాఖ నుంచి ప్రణీత్ కౌర్ ఎఫ్ఆర్ఓ మామడ, సిహెచ్ సంపత్ జూనియర్ అసిస్టెంట్, పశు సంవర్ధక శాఖ నుంచి ప్రకాష్ కుంటాల, డాక్టర్ హెచ్ విజయ్ కుమార్ కడెం, మున్సిపల్ శాఖ నుంచి సిహెచ్ కరుణాకర్ ఓఎస్, సయ్యద్ షకీర్ కాంట్రాక్ట్ వర్కర్స్, వైద్యారోగ్య శాఖ టి. రాధ పెంబి పిహెచ్‌సి, ఆశారాణి స్టాపు నర్సు పిహెచ్‌సి మామడ, ఐటిడిఎ శాఖ నుంచి జంగు వార్డన్ గురుకుల మామడ, ఆర్. సోమ్లా ప్రిన్సిపాల్ ట్రైబల్ వెల్ఫేర్ భైంసా, ఆర్‌డబ్ల్యుఎస్ శాఖ ప్రకాష్, ఎఈఈ సారంగాపూర్ నర్సింహస్వామి, సీనియర్ అసిస్టెంట్ సతీశ్ టైపిస్టు, వ్యవసాయ శాఖ నుంచి స్రవంతి యంఎఓ దిలావర్‌పూర్, అశోక్ కుమార్ ఎఈఓ భైంసా, బి. ప్రత్యాగాత్మ సీనియర్ అసిస్టెంట్ ఉద్యానవన శాఖ, ఎ. మహేంధర్ సెరికల్చర్ అధికారి, మౌనిక సెరికల్చర్ అధికారి, లచ్చన్న వర్కర్, డీఆర్‌డీఏ నుంచి సిహెచ్ జగన్నాథ్ ఎపివో దిలావర్‌పూర్, సుధాకర్ రెడ్డి ఈసి కుభీర్, ప్రతిభ భైంసా, జె. రమేష్ మామడ, అశోక్ ఖానాపూర్, మండల సమాఖ్య లోకేశ్వరం, విలేజ్ ఆర్గనైజేషన్ గుండంపల్లి, బి. రవి డిపియం డిఆర్‌డిఎ, సి. లక్ష్మణ్ ఎపియం భైంసా, ఎ. అరుణ ఎపియం మామడ, వైద్యారోగ్య శాఖ డాక్టర్ స్వప్న నిర్మల్, శోభాలత స్టాపు నర్సు ఏరియా ఆసుపత్రి నిర్మల్, యండి ఉస్మాన్ యంఎన్ఓ, సత్యనారాయణ ఎహెచ్ భైంసా, డాక్టర్ వేణుగోపాల్ మెడికల్ ఆఫీసర్ ఖానాపూర్, సహకార శాఖ నుంచి రాంరెడ్డి, రఘుస్వామి అసిస్టెంట్ రిజిస్ట్రార్, మహిళ శిశు సంక్షేమ శాఖ నుంచి మమత ఖానాపూర్, కిషోర్ కుమార్ నిర్మల్, యశోధ భైంసా, ప్రసూన ఖానాపూర్, ద్రౌపతి ముథోల్, వాణి నిర్మల్, విద్యుత్ శాఖ నుంచి ఈ. శ్రీనివాస్ ఎఎఈ భైంసా, పి. నారాయణ స్వామి ఎలక్ట్రికల్ సబ్ ఇన్‌స్పెక్టర్ నిర్మల్, పంచాయతీ రాజ్ శాఖ నుంచి మోహన్ ఈఓ నిర్మల్, తిరుపతి రెడ్డి పంచాయతీ కార్యదర్శి బాసర, బషీర్ ఆఫీస్ సబార్డినేట్ డిపిఓ నిర్మల్ వీరితో పాటు కె. నవీన్, హసీనాబేగం, సుధాకర్, రాజలింగు అడ్మినిస్ట్రేటివ్ అధికారి నిర్మల్, ఎస్. బాలాజీ స్కూల్ అసిస్టెంట్ మస్కాపూర్‌లు అవార్డులు పొందిన వారిలో ఉన్నారు.

మువ్వన్నెల జెండాకు సలాం

నిర్మల్‌స్పోర్ట్స్: మంత్రి అల్లోల నివాసంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయ కుల పాల్గొన్నారు.

● బీజేపీ ఆధ్వర్యంలో..

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మంగళవారం బీజేపీ నగర అధ్యక్షుడు నాయుడి మురళీ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అయ్యన్న గారి భూమయ్య, రావులరాంనాథ్, ఓడిసెల శ్రీనివాస్, మెడిసెమ్మ రాజు, ఆడెపు సుధాకర్, అంజు కుమార్ రెడ్డి, ప్రకాష్, రాజేంధర్, శ్రావణ్ రెడ్డి, ప్రవీణ్, ఆదర్శ్, తదితరులున్నారు.

● కాంగ్రెస్ ఆధ్వర్యంలో..

కాంగ్రెస్ ఆధ్వర్యంలో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. డీసీసీ అధ్యక్షుడు ఏలేటీ మహేశ్వర్‌రెడ్డి నివాసంలో కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు అయ్యన్న గారి పోశెట్టి జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు ఎండీ మజార్, సమన్వయ కర్త కొమ్ముల వినాయక్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు నాందేడపు చిన్ను, జుట్టు దినేష్, జింక సూరి, డి. సంతోష్, మోహినొద్దిన్, చరణ్, జునైద్, షేక్ ఆజ్మి, పద్మాకర్, హైదర్ తదితరులున్నారు.

బీజెవైఎం ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ..

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని బీజెవైఎం ఆధ్వర్యంలో తిరంగ బైక్ యాత్ర నిర్వహించారు. ఈ ర్యాలీని ఓడిసెల శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు డాక్టర్ మల్లికార్జున్ రెడ్డి , మెడిసెమ్మ రాజు, ఆడెపు సుధాకర్, భజరంగ్‌దల్ జిల్లా అధ్యక్షుడు ఎడిపల్లి నరేంధర్ తదితరులున్నారు.



బీజేపీ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరిస్తున్న దృశ్యం

● శిశు మందిర్‌లో..

పట్టణంలోని శిశు మందిర్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు కొండూరు నరేష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. డాక్టర్ రజిని ముఖ్య అతిథిగా పాల్గొని 10వ తరగతిలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు నగదును ప్రోత్సాహకం అందించారు. విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు.

● కృష్ణవేణి పాఠశాలలో..

పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో పాఠశాల డైరెక్టర్ సుధాకర్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు.

● మొక్కలను నాటిన కౌన్సిలర్ ..

పట్టణ శాంతినగర్ కౌన్సిలర్ నూతుల భూపతి రెడ్డి ప్రాథమిక పాఠశాల ఆవరణలో స్వాతంత్ర్యం సందర్భంగా మొక్కలను నాటారు. మొక్కలను సంరక్షించాలని కాలనీ వాసులకు సూచించారు.

ఆంధ్రజ్యోతి
భైంసా
నిర్మల్ । బుధవారం 16 ఆగస్టు 2017

విద్యార్థులకు నగదు ప్రోత్సాహకం అందజేత

భైంసా: మండలంలోని మిర్జాపూర్ ఉన్నత పాఠశాలలో గత సంవత్సరం పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించిన ఐదుగురు విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎ.జీవన్‌రావు మంగళవారం నగదు ప్రోత్సాహకాన్ని అందించారు. ఒక్కో విద్యార్థికి వెయ్యి రూపాయల చొప్పున రూ. 5వేలను అందించారు. ఇదే పాఠశాలకు చెందిన పి.శ్రీనివాస్, ఎ.ఎస్. ప్రసాద్ అనే ఉపాధ్యాయుడు విద్యార్థులకు ప్లేట్లను విరాళంగా అందించారు. విద్యార్థులకు అన్ని విధాలుగా ప్రోత్సహించేందుకు గాను తమవంతుగా సహకారం అందిస్తున్నట్లుగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు తెలిపారు.

శ్రీకాంత్‌చారి
ఆశయ సాధనకు అంకితమవుదాం: ఎమ్మెల్యే


మాట్లాడుతున్న ఎమ్మెల్యే

భైంసా: ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం గాను ప్రాణ త్యాగానికి ఒడిగట్టిన తెలంగాణ అమరవీరుడు శ్రీకాంత్ చారి ఆశయ సాధనకు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ అందరం అంకిత భావంతో ముందుకు సాగుదామని ముథోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో స్థానిక శ్రీకాంత్ చారి చౌరస్తాలో జరిగిన అమరవీరుడు శ్రీకాంత్ చారి 31వ జయంతి వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. ప్రత్యేక రాష్ట్ర కోసం శ్రీకాంత్ చారి అందుకు అనుగుణంగానే పోరుబాట పట్టి ఉద్యమించాడన్నారు. తన ప్రాణాన్ని సైతం త్యాగం చేసిన మహనీయుడన్నారు. విశ్వబ్రాహ్మణ సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ రాష్ట్ర సర్కార్ శ్రీకాంత్‌చారి జయంతి, వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఇదే క్రమంలో శ్రీకాంత్ చారి కుటుంబీకులకు ప్రభుత్వం నామినేటెడ్ పదవిని ఇచ్చి వారిని ఆదుకోవాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కేక్ కట్ చేసి వి ద్యార్థులకు తినిపించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమి షాల పాటు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పరిధిలోని వివిధ సంఘాల ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

కుంటాల: మండల కేంద్రమైన కుంటాలలో మంగళవారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళవారం ఉదయం స్థానిక హనుమాన్ ఆలయంలో అభిషేకం, ఖగడ హరతి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శ్రీకృష్ణ చిత్ర పటాన్ని ప్రత్యేక పల్లకిలో భాజాభజంత్రీలతో గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ఊరేగించారు. అనంతరం ఉట్లు కొట్టే కార్యక్రమంలో ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమంలో యువకులు పాల్గొని ఉట్లు కొట్టారు. అనంతరం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామంలో గల ప్రాచీన శ్రీ కృష్ణ ఆలయంలో సోమవారం రాత్రి నుంచి ప్రత్యేక భజన కార్యక్రమాలు చేపట్టారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ఎస్‌ఐ యూనుస్ అహ్మద్‌అలీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

రాష్ట్ర స్థాయి కిక్ బాక్సింగ్‌లో విద్యార్థికి గోల్డ్ మెడల్

ముథోల్: మండల కేంద్రం ముథోల్‌లోని అక్షర మోడల్ స్కూల్‌లో 5వ తరగతి చదువుతున్న జ్ఞానేశ్వర్ అనే విద్యార్థికి రాష్ట్ర స్థాయి కిక్ బాక్సింగ్ పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించి సెప్టెంబర్‌లో జరిగే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. మంగళవారం ముథోల్ ఎస్‌ఐ శ్రీనివాస్ విద్యార్థికి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం సుభాష్, రమేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జాతీయ రహదారిపై మొక్కలు నాటే కార్యక్రమం

భైంసా: పట్టణ సమీపంలోని జాతీయ రహదారి మార్గంలో మంగళవారం హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం ముమ్మరంగా జరిగింది. అటవీశాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల శ్రేణులు పాల్గొని మొక్కలు నాటారు. భైంసా సెక్షన్ అధికారి సయ్యద్ ఇర్ఫాన్ నేతృత్వంలో కర్ణాటక రాష్ట్ర విధానంలో మొక్కలను నాటారు. జాతీయ రహదారి రోడ్డు మార్గంలోని డివైడర్ భాగంలో అధికంగా మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో పట్టణ పరిధిలోని పలు యువజన, కుల సంఘాలతో పాటు ఎలక్ట్రానిక్ మీడియా యూనియన్ శ్రేణులు పాల్గొన్నాయి.

రైతు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

ముథోల్: రైతులు ఆర్థికంగా ఎదగాలని కాంగ్రెస్ పార్టీ ముథోల్ నియోజక వర్గ నాయకులు మోహన్‌రావు పటేల్ అన్నారు. మండలంలోని ఎడ్‌బిడ్ గ్రామంలో మంగళవారం రైతులు ఏర్పాటు చేసిన మణికంఠ రైతు పరపతి సహకార సంఘాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు కలిసికట్టుగా ఉండి సహకార సంఘాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. రైతులకు అవసరమగు పురుగులమందులు, ఎరువులు అందుబాటులో ఉంటాయన్నారు. అంతేగాకుండా తక్కువ ధరలకే లభిస్తాయన్నారు. దీంతో పాటు రైతులు మరింత అభివృద్ధి చెందేందుకు సంఘం దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అన్నెల రాజేశ్వర్, మాజీ సర్పంచ్ పోతన్న, నాయకులు శంకర్‌చంద్రే, శ్రీనివాస్, సాయిలు, సహకార సంఘం సభ్యులు పాల్గొన్నారు.

గజ్జలమ్మ పాటల సీడీ ఆవిష్కరణ

కుంటాల: మండల కేంద్రం కుంటాల ప్రజల ఇలవేల్పు గజ్జలమ్మ పాటల సీడీని మంగళవారం స్థానిక ఎంపీటీసీ సమత, మాజీ సర్పంచ్ సుజాతలు ఆవిష్కరించారు. గ్రామానికి చెందిన గేయ రచయిత శ్రీ శివ రచించిన ఊరువాడ ఒక్కటాయె అనే గజ్జలమ్మ పాటల సీడీని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గీత మాధురి, డ్యాన్స్ మాస్టర్ సాయికుమార్‌లు పాల్గొన్నారు.

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా


భైంసాలో జెండా వందనం చేస్తున్న ఎమ్మెల్యే, పలువురు


నృత్యాలు చేస్తున్న విద్యార్థినులు

భైంసా: పట్టణ పరిధిలో మంగళవారం స్వాతంత్ర్య వేడుకలు కన్నుల పండువగా జరిగాయి. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో, సంస్థల్లో, విద్యాలయాల్లో, రాజకీయ పార్టీ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేసారు. ముథోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి స్థానిక ఏరియా ఆసుపత్రిలో, మున్సిపల్ కార్యాలయంలో వైస్ చైర్మన్ జాబీర్ అహ్మద్ జాతీయ పతకాలను ఎగురవేసారు. ప్రధానంగా గిరిజన ఆశ్రమ పాఠశాలకు చెందిన బాలికలు ప్రభాత్‌భేరిలో సంప్రదాయ గిరిజన నృత్యాలు నిర్వహించగా అందరినీ ఆకట్టుకున్నాయి. శివాని హైస్కూల్ విద్యార్థులు యోగా విన్యాసాలతో, వేదం పాఠశాల విద్యార్థుల ప్రత్యేక ప్రదర్శనలు వేడుకలలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

భైంసారూరల్: భారతదేశ 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని మంగళవారం నిర్వహించిన జెండా పండుగలో ప్రతి ఒక్కరు పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన పిలుపుమేరకు ప్రతీ ఒక్కరు ప్రతిజ్ఞ చేశారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ నంగి వనిత, రూరల్ సర్కిల్ కార్యాలయంలో సీఐ వినోద్, పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐ చంద్రశేఖర్, ఐకేపీ కార్యాలయంలో ఏపీ సాయి ప్రసాద్‌తో పాటు గ్రామ పంచాయితీ కార్యాలయాల్లో జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమాల్లో జెడ్పీటీసీ నీలాబాయి రాంకిషన్, ఎంపీపీ నంగి వనిత, ఎంపీ డీవో సాయిరాంలు పాల్గొన్నారు.

కుంటాల: మండలంలో మంగళవారం 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ కొత్తపల్లి గంగామణి జెండా ఎగురవేయగా తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సంతోష్‌రెడ్డి, వ్యవసాయశాఖ కార్యాలయంలో అధికారి సోమలింగరెడ్డి, పలు ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు జెండాను ఎగురవేశారు. ఆయా గ్రామాల్లో సైతం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు.

ముథోల్: మండల కేంద్రమైన ముథోల్‌తో పాటు ఆయా గ్రామాల్లో మంగళవారం 71వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ అనూష సాయిబాబా, తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ లక్ష్మణ్, వ్యవసాయ పరిశోధన స్థానంలో శాస్త్రవేత్త డాక్టర్ విజయ్‌కుమార్, విద్యావనరుల కార్యాలయంలో ఎంఈవో మైసాజీ, పోలీస్ స్టేషన్‌లో సీఐ రఘుపతి, ఐసీడీఎస్ కార్యాలయంలో సీడీపీవో ఛాయాదేవి, ఏవో కార్యాలయంలో ఏడీఏ ఆంజిప్రసాద్, పంచాయితీరాజ్‌లో డీఈఈ రాధాకిషన్‌రెడ్డి, స్థానిక గ్రామపంచాయితీలో సర్పంచ్ అనిల్, ఆయా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఉపాధ్యాయులు గ్రామ పంచాయితీలలో సర్పంచ్‌లు జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా మండలంలోని చించాల ప్రాథమిక పాఠశాల ముథోల్‌లోని రబీంద్ర, అక్షర, శిశుమందిర్ పాఠశాలల్లో విద్యార్థులు చేసిన నృత్యాలు, రాజకీయ నాయకుల వేషధారణ చూపరులను ఆకట్టుకున్నాయి.

బాసర: బాసర గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ శైలజ సతీశ్వర్‌రావు, పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐ నర్సయ్య, దేవస్థాన కార్యాలయం వద్ద ఈవో సుధాకర్‌రెడ్డి, ట్రిపుల్ ఐటీలో డైరెక్టర్ సత్యనారాయణలు జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు.

లోకేశ్వరం: మండల కేంద్రం లోకేశ్వరంతో పాటు పలు గ్రామాల్లో స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో, పాఠశాలల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కుంటాల లక్ష్మి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ లోకేశ్వర్‌రావు, ఏవో కార్యాలయంలో ఏవో గణేష్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డా.రాజశ్రీ, పశు వైద్య శాలలో డా.జెన్నీ, పోలీస్‌స్టేషన్ ఎస్‌ఐ రమేష్, సహకార సంఘంలో చైర్మన్ చిన్నారావు, జెడ్పీ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు విజయ, వెంకటరమణ, జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ పరుశురాం నాయక్, ఐకేపీ కార్యాలయంలో ఏపీఎం గంగారెడ్డి, కస్తూర్బా పాఠశాలలో ప్రిన్సిపల్ అనసూయ, మండలంలోని ఆయా గ్రామపంచాయతీలలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు జెండాలను ఎగురవేశారు.

కుభీర్: మండలంలోని అన్ని గ్రామాల్లో మంగళవారం 71వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీకాంత్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ రాథోడ్ యోగిత, విద్యావనరుల కేంద్రంలో ఎంఈవో చంద్రకాంత్, ఐకేపీలో ఏపీఎం సృజన్‌కుమార్‌రెడ్డి, ఏఎంసీలో చైర్మన్ తూం లక్ష్మీబాయి, పీఏసీఎస్ చైర్మన్ రాములు, ట్రాన్స్‌కో ఏఈ ఆంబాజీనాయక్, ఎస్‌ఐ రమేష్, డా. శ్యాంకుమార్, ప్రిన్సిపల్ రామారావు, జెడ్పీహెచ్ఎండీ సురేష్, తపస్వి, వివేకనంద, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ దత్తాత్రి, రవికుమార్, గ్రామ సర్పంచ్ గోరేకర్‌బాబులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. అభ్యాస్ స్కూల్ విద్యార్థులు 131 అడుగుల జాతీయ జెండాతో గ్రామంలోని ప్రధాన వీధుల గుండా నిర్వహించిన ర్యాలీ పలువురిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దేవేందర్‌రెడ్డి, నాయకులు, తూం రాజేశ్వర్, ఎన్నిల అనిల్, శంకర్ చౌహాన్, సాంబ్లీ రమేష్‌లున్నారు.


కుభీర్‌లో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ


భైంసారూరల్‌లో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు

జూనియర్ అసిస్టెంట్‌కు ఉత్తమ అవార్డు

ముథోల్: మండల కేంద్రం ముథోల్‌లోని మండల పరిషత్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న గంగా భూషణ్‌కు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంగళవారం జిల్లాకేంద్రంలో గృహనిర్మాణ, న్యాయ శాఖ మంత్రి అల్లోల్ల ఇంద్రకరణ్‌రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగిగా అవార్డు అందుకున్నారు.

బోర్ పంపు ప్రారంభం

కుభీర్: మండలంలోని డోడర్న తండా నెం.1 ఇటీవలే ఎస్‌డీపీ నిధులు రూ.లక్షతో ఏర్పాటు చేసిన నీటీ బోర్ పంపును మంగళవారం టీఆర్‌ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి తూమ్‌రాజేశ్వర్ ప్రారంభించి మాట్లాడారు. టీఆర్‌ఎస్ ప్రభుత్వం బడుగు బలహీన ప్రజల అభ్యున్నతికి ప్రవేశపెడుతున్న పలు పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో టీఆర్‌ఎస్ నాయకులు తూం రాజేశ్వర్ చౌహాన్ శంకర్, నాగలింగం, శ్యాంరావు, ఆనంద్, పీఏసీఎస్ చైర్మన్ రాములు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

పశు పోషణపై శ్రద్ధ చూపాలి


డాక్టర్. సర్వోత్తం,
ప్రభుత్వ పశువైద్యాధికారి పల్సి.

ఆంధ్రజ్యోతి: వర్షాకాలంలో పశువులకు వ్యాధులు సోకకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలి..?

అధికారి: వర్షాకాలంలో కలుషిత నీటితో పశువుల్లో వ్యాధులు సోకే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ఈ నీటిని తాగడం వల్ల పశువులుకు తీవ్రంగా జ్వరానికి గురై కండరాల నొప్పులు వచ్చి నీరసించిపోతాయి. వెంటనే పశువైద్యాధికారిని సంప్రదించి మందులు వేయాలి.

ఆంధ్రజ్యోతి: వ్యాధుల నివారణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు..?

అధికారి: రైతులు ముందస్తు జాగ్రత్తగా టీకాలు వేయించాలి. మండలంలోని నిగ్వా, వాయి, లింగి, మాలేగాం, అంతర్ని, సోనారి గ్రామాల్లో శిబిరాలను ఏర్పాటు చేసి 2205 ఎడ్లు, ఆవులు, 350 గేదెలకు గాలికుంట నివారణకు టీకాలు వేయడం జరిగింది. గొర్రెల్లో చిటుకురోగం వ్యాధి సోకకుండా టీకాలను వేస్తున్నాం. వ్యాధుల పట్ల రైతులకు అవగాహన కల్పిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: రాయితీ పథకాల ద్వారా దానా, గడ్డి కోత యంత్రాలు అందిస్తున్నారా..?

అధికారి: ప్రభుత్వం రాయితీపై రూ. 2625 చెల్లించే రైతులకు 3క్వింటాళ్ల దానా, గడ్డి కోత యంత్రాల కోసం రైతులు దరఖాస్తు చేసుకుంటే సబ్సిడీపై 2హెచ్‌పీ 2 బ్లేడ్‌లు గల యంత్రాన్ని రూ.9405 అందజేస్తాం.

-కుభీర్

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 5,7



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): విద్యార్థులకు అడ్మిషన్లు లభిస్తాయి. ఫలితాలు ఉల్లాసం కలిగిస్తాయి. సోదరీ, సోదరుల విషయాల్లో శుభ పరిణామాలు సంభవం. ఒక సమాచారం ఉల్లాసం కలిగిస్తుంది. ప్రేమలు ఫలిస్తాయి.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ఇల్లు, స్థల సేకరణ ప్రయత్నాలు ఫలిస్తాయి. అనుకున్న డబ్బు సకాలంలో చేతికి అందుతుంది. ఇంటి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం.



మిథునరాశి: (మే21-జూన్21): విద్యా సంస్థల్లో ప్రవేశంపై ఒక నిర్ణయానికి వస్తారు. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లకు అనుకూలం. వాహనాల కొనుగోలుకు అనుకూల సమయం. కీలకమైన మెయిల్స్, పత్రాలు అందుకుంటారు. కొత్త పరిచయాలు ఏర్పడతాయి.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ఆర్థిక వ్యవహారాలకు సంబంధించిన ఒత్తిడి తగ్గుతుంది. వేడుకలు, శుభకార్యాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. ఫొటోగ్రఫీ, గ్రానైట్, గ్రాఫిక్స్, రచనా రంగాల వారికి ప్రోత్సాహకరం.



సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): పొదుపు పథకాలు, పెట్టుబడులపై దృష్టి సారిస్తారు. శుభకార్యాలు, వేడుకలు ఉల్లాసం కలిగిస్తాయి. సహకార సంఘాలు, బ్యాంకులతో పనులు పూర్తవుతాయి. బృంద కార్యక్రమాల్లో కీలక పాత్ర పోషిస్తారు.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): ప్రముఖులను కలుసుకుంటారు. వృత్తి, వ్యాపారాల్లో గత అనుభవంతో లక్ష్యాలు సాధిస్తారు. సినీ, రాజకీయ, ప్రభుత్వ రంగాల వారు గౌరవ పదవులు అందుకుంటారు. సంకల్పం నెరవేరుతుంది.



తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): వివాహాది శుభకార్యాలు, సమావేశాల్లో కీలకపాత్ర పోషిస్తారు. ఆర్థికపరమైన వ్యూహాలు, ప్రణాళికలు అమలు చేస్తారు. బంధుమిత్రుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. సంకల్పం నెరవేరుతుంది.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): రుణాలు, పెట్టుబడుల విషయంలో పెద్దల సహకారం లభిస్తుంది. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. రుణాలు మంజూరవుతాయి. ఇంక్రిమెంట్లు లభిస్తాయి. సంస్మరణల్లో పాల్గొంటారు.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): వివాహాది శుభకార్యాల్లో పాల్గొంటారు. శ్రీవారు, శ్రీమతి వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది. స్పెక్యులేషన్లు లాభిస్తాయి. ప్రియతముల నుంచి శుభ సందేశాలు అందుకుంటారు. రక్షణ, న్యాయ రంగాల వారికి శుభప్రదం.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): వ్యవసాయం, వ్యాపార రంగంలోని వారికి నిధులు సర్దుబాటవుతాయి. సహోద్యోగుల ఆంతరంగిక విషయాలు చర్చకు వస్తాయి. విందు, వినోదాలతో ఉల్లాసంగా గడుపుతారు. ఉద్యోగుల నియామకాలకు అనుకూలం.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ప్రేమానుబంధాలు బలపడతాయి. చిన్నారులు, ప్రియతముల విషయాల్లో శుభ పరిణామాలు సంభవం. పెట్టుబడులు లాభిస్తాయి. వివాహాది, శుభకార్యాల్లో పాల్గొంటారు. సంకల్పం నెరవేరుతుంది.



మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): గృహారంభ, ప్రవేశాలకు అనుకూలం. వేడుకలకు ఏర్పాట్లు చేస్తారు. సీట్లు, స్థలం మార్పు కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. చేపట్టిన పనులు పట్టుదలతో పూర్తిచేస్తారు.


-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

బంగారు తెలంగాణకు సహకరించాలి

● మండలి చైర్మన్ స్వామిగౌడ్

ఆసిఫాబాద్‌రూరల్: బంగారు తెలంగాణకు ప్రతీ ఒక్కరు సహకరించాలని శాసన మండలి చైర్మన్ స్వామిగౌడ్ అన్నారు. మంగళవారం ఆసిఫాబాద్ పట్టణంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేశారు. రూర్బన్ పథకం కింద రూ. 50 లక్షలతో నిర్మించనున్న ఉద్యానవనం, రూ. 50 లక్షలతో నిర్మించనున్న డివైడర్లు, రూ. కోటితో నిర్మించనున్న రోడ్డు వెడల్పు, రూ. 40 లక్షలతో నిర్మించనున్న సెంట్రల్ లైటింగ్ సిస్టం పనులకు శంకుస్థాపన, జూబ్లీ మార్కెట్‌లో పలు అభివృద్ధి పనులను ఆయన ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లా సర్వాతోముఖాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. నూతనంగా ఏర్పడిన కుమరం భీం జిల్లాలో దశల వారిగా అభివృద్ధి పనులు జరుగుతాయన్నారు.

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు తనను ఎంతో ఆకట్టుకున్నట్లు ఆయన పెర్కొన్నారు.



ఆసిఫాబాద్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న మండలి చైర్మన్ స్వామిగౌడ్

కార్యక్రమంలో కలెక్టర్ చంపాలాల్, ఎమ్మెల్సీ పురాణం సతీష్, ఎమ్మెల్యే కోవలక్ష్మి, సర్పంచ్ మర్సుకోల సరస్వతి, మార్కెట్ కమిటీ చైర్మన్ గంధం శ్రీనివాస్, సింగిల్‌విండో చైర్మన్ అలీబీన్‌అహ్మద్, జడ్పీటీసీ అరిగెల నాగేశ్వర్‌రావు, పీఆర్‌ఈఈ వెంకట్‌రావు, ఆర్‌అండ్‌బీ ఈఈ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

'కార్మికుల శ్రేయస్సే కాంగ్రెస్ ధ్యేయం'



కాంగ్రెస్‌లో చేరిన ఓసీపీ కార్మికులకు పార్టీ కండువాను కప్పుతున్న ఆత్రం సక్కు

ఆసిఫాబాద్: కార్మికుల శ్రేయస్సే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆత్రం సక్కు అన్నారు. మంగళవారం ఓసీపీలలో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ డ్రైవర్లు, ఆపరేటర్లు సుమారు 200 మంది కాంగ్రెస్‌లో చేరగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అవినీతి అక్రమాలు రోజురోజుకు పెరిగి పోతున్నాయని, పోలీసుల రాజ్యం కొనసాగుతోందన్నారు. ప్రభుత్వం మెనిఫెస్టోలో పెట్టిన హామీలను విస్మరించిందన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పిస్తామని ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించారని అన్నారు. మిషన్ భగీరథలో ప్రజల సొమ్మును దుర్వినియోగం అవుతుందన్నారు. 2019 ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. అనంతరం ఓసీపీ డ్రైవర్ల యూనియన్ గౌరవ అధ్యక్షుడు, డీసీసీ ప్రధాన కార్యదర్శి విశ్వప్రసాద్ రావు మాట్లాడుతూ ఓసీపీలో జరుగుతున్న కుట్రలు, అన్యాయాలపై కార్మికుల పక్షాన పోరాడి స్థానికులకే ఉద్యోగ అవకాశాలు కల్పించామన్నారు. ఈ సందర్భంగా కార్మికులు ఆత్రం సక్కు, విశ్వప్రసాద్‌రావు, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు బాలేష్‌గౌడ్‌లను పూల మాలలతో సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు మండల పార్టీ అధ్యక్షుడు చిట్ల నారాయణ, ఎస్సీ సెల్ అధ్యక్షుడు వసంత్‌రావు, యువజన సంఘం అధ్యక్షుడు శైలేందర్, సర్పంచ్ పోచయ్య, దత్తు, నాయకులు మంగ, ఎథె శ్యాం, అసాద్, తన్ను, డ్రైవర్స్ సంఘం నాయకులు గోవింద్, గందె నాగయ్య, చోటాన్, కార్మికులు పాల్గొన్నారు.

'దివ్యాంగుల సంక్షేమం కోసం కృషి'



దివ్యాంగులతో మాట్లాడుతున్న కలెక్టర్

మంచిర్యాల క్రైం : దివ్యాంగుల సంక్షేమం కోసం కృషి చేస్తున్నామని కలెక్టర్ ఆర్వీ కర్ణన్ అన్నారు. మంగళవారం పాత గర్మిళ్లలోని తెలంగాణ దివ్యాంగుల మానసిక పునరావాస కేంద్రాన్ని తల్లిదండ్రులతో కలిసి సందర్శించి వారికి పండ్లు, స్నాక్స్ అందజేశారు. జిల్లా యంత్రాంగం తరుపున తప్పనిసరిగా మౌలిక సదుపాయకల్పనకు కృషి చేసామన్నారు. వీరికి సన్నబియ్యం, నివసించేందుకు భవనాన్ని పరిశీలిస్తామని అన్నారు. మానసిక వికలాంగులకు విద్య నేర్పించేందుకు టీచర్‌ను జిల్లా విద్యాశాఖ అధికారితో మాట్లాడి ఏర్పాటు చేస్తానని తెలిపారు.

పోలీస్ స్టేషన్ అంటే ప్రజలకు భయం పోవాలి

● సీపీ విక్రమ్‌జీత్‌దుగ్గల్ ● రామగుండం కమిషనరేట్‌లో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

గోదావరిఖని: పోలీసులు ప్రజలతో మమేకం కావడమే లక్ష్యమని, పోలీస్ స్టేషన్ అంటే ప్రజలకు భయం పోవాలని రామగుండం పోలీస్ కమిషనర్ విక్రమ్‌జీత్ దుగ్గల్ పిలుపునిచ్చారు. మంగళవారం పోలీస్ కమిషరేట్‌లో స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. సీపీ విక్రమ్‌జీత్ దుగ్గల్ ముఖ్య అతిథిగా హాజరై మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం సీపీ మాట్లాడుతూ రామగుండం కమిషరేట్ ఏర్పడిన తరువాత పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల్లో నేరాల సంఖ్య తగ్గుముఖం పట్టాయని, పోలీసింగ్‌ను పటిష్ఠపరిచి శాంతి భద్రతల విషయంలో రాజీపడడం లేదన్నారు. జనమైత్రి పోలీస్‌తో గ్రామస్థాయిలో ఏమి జరుగుతుందన్న విషయాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నామన్నారు. పునర్జన్మ, పునరావాస కార్యక్రమాలతో మానసికంగా రోడ్ల వెంట తిరిగే వారికి ఆధరించి మామూలు స్థితికి స్థితికి తీసుకువస్తున్నామని తెలిపారు. మహిళలు, యువతుల రక్షణ కోసం షీటీమ్ ఏర్పాటు చేసి నిరంతరం గస్తీని పెంచుతున్నామని, హైదరాబాద్ తరహా పోలీస్ వ్యవస్థను ఏర్పాటు చేయడానికి ఇప్పటికే కొంత మందికి శిక్షణ కూడా ఇచ్చినట్టు, రెండు జిల్లాల్లో పది మోడల్ పోలీస్ స్టేషన్లు ఎంపిక చేసి వాటిలో ఈ విధానాన్ని అమలు చేయనున్నట్టు చెప్పారు. 5ఎస్ విధానం వల్ల పోలీస్ స్టేషన్‌లలో పరిశుభ్రతతో పాటు నిరంతరం సిబ్బంది ఉండి, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టినట్టు చెప్పారు. పోలీస్ సిబ్బంది ఎప్పుడూ విధి నిర్వహణలో బిజీగా ఉంటారని, వారు కుటుంబ సభ్యులతో గడపడానికి పుట్టిన రోజు, పెళ్లి రోజున వారికి సెలవును మంజూరు చేస్తున్నట్టు, సిబ్బందికి వారి కుటుంబ సభ్యులకు మెగా హెల్త్ క్యాంపులు, యోగా కేంద్రాల ను ఏర్పాటు చేశామని, పోలీస్ సంక్షేమానికి ప్రభుత్వం పెద్ద పీఠ వేస్తోందన్నారు. ఈ వేడుకల్లో అడిషనల్ డీసీపీ ప్రవీణ్‌కుమార్, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ విజయసారధి, వన్‌టౌన్ సీఐ జగ్గి కృష్ణ, రామగుండం సీఐ వాసుదేవరావు పాల్గొన్నారు.



గౌరవ వందనం స్వీకరిస్తున్న సీపీ విక్రమ్‌జీత్‌దుగ్గల్

● ఉత్తమ పోలీసులకు ప్రశంసాపత్రాలు..

విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన పోలీసులకు రామగుండం కమిషనర్ విక్రమ్‌జీత్‌దుగ్గల్ ప్రశంసా పత్రాలు అందజేశారు.

ప్రశంసా పత్రాలు అందుకున్న వారిలో అడిషనల్ డీసీపీ ప్రవీణ్‌కుమార్, ఎస్‌బీ ఇన్ స్పెక్టర్ విజయసారధి, వన్‌టౌన్ సీఐ గజ్జి కృష్ణ, టుటౌ న్ సీఐ చల్లా దేవారెడ్డి, రామగుండం సీఐ వాసుదేవరా వు, ట్రాఫిక్ సీఐ వెంకటేశ్వర్లు, పెద్దపల్లి సీఐ ఎడ్ల మ హేష్, మంథని సీఐ నటేష్, వన్‌టౌన్ ఎస్‌ఐలు మ హేందర్, దేవయ్య, శ్రీనివాస్‌రావు, రమేష్‌బాబు, సీ హెచ్ రాజమొగిలి, డీ రాజిరెడ్డి, రవి ప్రసాద్, శ్రీనివాస్, సమ్మయ్య, జీవన్, ఆర్‌ఎస్‌ఐలు అంజన్న, శ్రీనివాస్, పీఆర్‌ఓ ప్రవీణ్, అరుణ ఉన్నారు.

ఆదిలాబాద్ జిల్లాలో ఉత్తమ సేవలకు ప్రశంస పత్రాల అందజేత

71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ఆదిలాబాద్ జిల్లాలో ఉత్తమ విధులను నిర్వహించిన వివిధ శాఖలకు చెందిన అధికారులు, ఉద్యోగులు, సిబ్బందికి మంగళవారం జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో మంత్రి జోగురామన్న, కలెక్టర్ బుద్ధప్రకాశ్ అవార్డులను అందజేశారు. వారిలో కొందరు..



మంత్రి, కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న జేసీ కృష్ణారెడ్డి



రిమ్స్ డైరెక్టర్ అశోక్ | ఆదిలాబాద్ డీఎఫ్‌వో కొండల్‌రావ్ | ఆదిలాబాద్ ఆర్‌వో సూర్యనారాయణ | ఉట్నూర్ ఆర్డీవో విద్యాసాగర్ | ఈఈ మారుతి | ఎస్ఈ ట్రాన్స్‌కో చౌహన్ | ఎస్సీ కార్పొరేషన్ ఈడీ కిషన్ | ట్రైబల్ వెల్ఫేర్ ఈఈ రమేష్ | ఏఆర్ డీఎస్పీ సీతారాములు



డీబీసీడబ్ల్యువో మేఘనాథ్ | డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో సాధన | రమాఅశోక్ | కలెక్టర్ సీసీ హన్మంత్‌రావ్ | కలెక్టరేట్ డీటీ రోహిత్ | తాంసి తహసీల్దార్ రాంరెడ్డి | సరిత ఆర్డీవో ఆఫీస్ సీనియర్ అసిస్టెంట్ | ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ రమేష్ | డీఎస్‌వో తనుజ | ఉత్తమ సర్పంచ్ ఉమ్మడిభాగ్యమ



విష్ణువర్ధన్ | ఏకవీర నృత్యకళాకారిణి | భాగ్యలక్ష్మి | విజయ్‌కుమార్ | శ్రీనివాస్ | ఎంవీఐ వేణు | ఎంపీడీవో భూమయ్య | కల్పన ఆర్టీసీ | వీఓస్

నిర్మల్ జిల్లాలో ఉత్తమ సేవలకు ప్రశంస పత్రాల అందజేత

71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా నిర్మల్ జిల్లాలో ఉత్తమ విధులను నిర్వహించిన వివిధ శాఖలకు చెందిన అధికారులు, ఉద్యోగులు, సిబ్బందికి మంగళవారం జిల్లాకేంద్రంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో మంత్రి అల్లోల, కలెక్టర్ ఇలంబరిది అవార్డులను అందజేశారు. వారిలో కొందరు..



మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకుంటున్న ఆర్ అండ్ బీ ఈఈ శ్రీనివాస్‌రావు



జి. నగేష్, డిఆర్‌వో | జాఫర్ హైమద్, జెడిహెచ్ | దామోదర్ రెడ్డి, డీఎఫ్‌వో | రమేష్, సీనియర్ అసిస్టెంట్ రెవెన్యూ శాఖ | రాజేశ్వర్, అటెండర్ రెవెన్యూ శాఖ | శంకర్, తహసీల్దార్ నిర్మల్ | వెంకట రమణ రెవెన్యూ శాఖ, నిర్మల్ | అశోక్, న్యాయవాది, నిర్మల్ | వెంకట రమణ, జూనియర్ అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్



వి. అశోక్ కుమార్, డిప్యూటీ ఈఈ, ఆర్ అండ్ బీ | కోదాడీ రాజు, దస్తురాబాద్ ఎస్ఐ | రవీందర్, సారంగాపూర్ ఎస్ఐ | దేవిదాస్, పోలీస్ శాఖ | నవీన్ రెడ్డి, కానిస్టేబుల్, పెంబి పిఎస్ | సుధీర్, ప్రముఖ వ్యాపార వేత్త | అజయ్ కుమార్ రెడ్డి, ఎంవీఐ నిర్మల్ | శీనివాస్, వైద్యారోగ్య అధికారి | పి. నర్సింహ స్వామి, సీనియర్ అసిస్టెంట్ ఆర్‌డబ్ల్యుఎస్, నిర్మల్



సవంతి, ఎవో దిలావర్‌పూర్ | ఎంఎ ఆలీం, అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ నిర్మల్ | రమణారెడ్డి | రాంరాజు, ఫొటోగ్రాఫర్ | జల్ల గంగాధర్, డిప్యూటీ ఈఈ పంచాయతీరాజ్ శాఖ | ప్రదీప్ కుమార్, డ్రాఫ్స్‌మెన్ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ | ఆర్. విఠల్, టెక్నికల్ అధికారి ఇరిగేషన్ శాఖ | కరుణాకర్, వాటర్ సప్లయ్ మున్సిపాలిటీ, నిర్మల్ | సయ్యద్ సాకీర్, కాంట్రాక్ట్ వర్కర్స్ మున్సిపాలిటీ నిర్మల్

జిల్లాను సస్యశ్యామలంగా చేస్తాం

- జనవరి 18 నుంచి ఇంటింటికీ మంచినీరు
- స్వర్ణ ప్రాజెక్టు స్థిరీకరణకు రూ. 15.96 కోట్ల మంజూరు
- సరస్వతీ కెనాల్‌కు రూ. 49.30 కోట్ల మంజూరు
- మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి స్వాతంత్ర్య సందేశం..



మాట్లాడుతున్న మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి

(ఆంధ్రజ్యోతి, నిర్మల్)

నిర్మల్ జిల్లా సర్వతోముఖాభివృద్ధికి ప్రజలు అధికారులు పునరంకితమైతే అన్ని రంగాల్లో సమగ్ర అభివృద్ధి సాధ్యమని రాష్ట్ర మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి పిలుపునిచ్చారు. 71వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎన్టీఆర్ మినీ స్టేడియంలో ఏర్పాటు చేసిన సభలో మంగళవారం ఆయన ప్రసంగించారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటైన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు ముందేన్నడూ లేని విధంగా అమలవుతున్నాయన్నారు. సీమాంధ్ర నాయకుల నిర్లక్ష్యం ఛేధించి తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకు ఏర్పాటైందన్నారు. తెలంగాణ ప్రజలు ఎదుర్కొనే నీరు, నిధులు, ఉద్యోగాల కల్పన ధ్యేయంగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. బడుగు బలహీనవర్గాల అభివృద్ధి కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేసి వారి అభ్యున్నతికి తెలంగాణ ప్రభుత్వం కృతనిచ్చయంతో పని చేస్తుందన్నారు. దేశంలోనే తెలంగాణ అగ్ర స్థానంలో నిలిపేందుకు జరుగుతున్న కృషిలో అందరి భాగస్వామ్యం ఉండాలని ఆకాంక్షించారు. నిర్మల్ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయనున్నట్లు ప్రకటించారు. ఇప్పటికే జిల్లాలో ప్రజలకు సంక్షేమ పథకాలు కొనసాగిస్తున్నామన్నారు. జిల్లాలో మిషన్ భగీరథ ద్వారా జిల్లాలోని 696 ఆవాసాలకు సురక్షితమైన మంచి నీరందించే ప్రయత్నం డిసెంబర్‌లోగా పూర్తి కానున్నట్టు తెలిపారు. మిషన్ కాకతీయ పథకం 3వ దశలో 63 చెరువుల పునరుద్ధరణకు రూ.20.05 కోట్లు ప్రభుత్వం ఆమోదం తెలిపిందని వివరించారు. స్వర్ణ ఆయకట్టు స్థిరీకరణకు రూ.15 కోట్ల 96 లక్షల ఆమోదం లభించిందని వాటితో అలూర్, తాంషి, శాకెర, గ్రామాల్లో చెక్‌డ్యాంలు నిర్మించనున్నట్టు తెలిపారు. సరస్వతీ కెనాల్‌కు రూ. 49.30 కోట్లు. డీ 27, 28 ప్యాకేజీ క్రింద రూ. 37కోట్ల 68లక్షలు మంజూరైనాయన్నారు. ఇప్పటి వరకు 38 ఎత్తిపోతల పథకాలు పూర్తి చేసి నీరందిస్తున్నామన్నారు. ఎస్‌ఆర్‌ఎస్పీ పునరుజ్జీవం పథకానికి రూ. వెయ్యికోట్లు మంజూరైనట్టు తెలిపారు. బడుగు, బలహీన, మైనార్టీ వర్గాలకు షాదీముబారక్, కల్యాణలక్ష్మి పథకాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. జిల్లాలో 2049 మందికి ఆర్థిక సాయమందించామన్నారు. గృహ నిర్మాణ పథకంలో భాగంగా ముధోల్, నిర్మల్‌లో 400ల చొప్పున, ఖానాపూర్ నియోజకవర్గంలో 160 నిర్మాణ పనులు చేపట్టామని పేర్కొన్నారు. జిల్లాలో 1,42,224 మందికి 15 కోట్ల 75 లక్షల పెన్షన్లు అందించామన్నారు. ఉపాధి హామీ ద్వారా రూ. 57 కోట్ల 87 లక్షలు చెల్లించామన్నారు. తెలంగాణ ప్రభుత్వం విద్యాభివృద్ధికి పెద్దపీఠవేసిందని తెలిపారు. రైతు బంధు పథకం క్రింద 52 మంది రైతులకు 43.82 లక్షల రుణాలు మంజూరు చేశామన్నారు. గిరిజనుల అభివృద్ధిలో భాగంగా వసతి గృహాలు నిర్వహించి ప్రావీణ్యం పెంపొందిస్తున్నామన్నారు. భూమి కొనుగోలు పథకంలో భాగంగా 157 దళిత మహిళాలకు 468 ఎకరాల భూమి 1776.31 లక్షలతో కొనుగోలు చేసి రిజిష్టర్ చేశామన్నారు. ఎస్టీలు, బీసీలు, మైనార్టీలు సంక్షేమానికి రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 48 ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల ద్వారా రైతులకు విత్తనాలు ఎరువులు సరఫరా చేసినట్లు పేర్కొన్నారు. కోట్లతో 1825 మందికి 33 కోట్లరుణాలు అందించామన్నారు. 24378 మంది సభ్యులకు రూ. 69.97 కోట్లు రుణాలందించామన్నారు. నిర్మల్, ఖానాపూర్‌లో ఎమ్మెల్యే క్వార్టర్ల నిర్మాణం పూర్తయినట్టు తెలిపారు. రూ. 30 కోట్లతో నిర్మల్‌లో ఇంటిగ్రేటేడ్ కలెక్టర్ సమూదాయ భవనాలు మంజురైనట్లు తెలిపారు. 7148 గొర్రెల యూనిట్లు పంపిణీ చేస్తామన్నారు. మత్స్యశాఖ కార్మికశాఖ ఉద్యానవన పంటలపై అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయన్నారు. రైతుల నుండి 10 లక్షల 55 వేల క్యింటాళ్ళ ధాన్యం కొనుగోలు చేసి రూ. 162 కోట్లు చెల్లించినట్లు వివరించారు. పంచాయితీరాజ్, యువజన క్రీడలు, గ్రామ పంచాయితీల అభివృద్ధి కార్యక్రమాలు వివిరించారు. వైద్య ఆరోగ్య శాఖ ద్వారా ఇప్పటి వరకు 500ల కేసీఆర్ కిట్‌లు పంపిణీ చేసినట్లు తెలిపారు. అటవీ శాఖ ద్వారా 96.60 లక్షలు హరితహారంలో మొక్కలు నాటాల్సి ఉండగా ఇప్పటి వరకు 30 లక్షల మొక్కలు నాటడం పూర్తయినట్లు పేర్కొన్నారు. విద్యుత్ పంపిణీ సంస్థ ఆధ్వర్యంలో ప్రగతి పనులు చేపట్టామన్నారు. స్వచ్ఛా భారత్ అమలు, రెవెన్యూ రికార్డుల వెరిఫికేషన్, గుడుంబా ఆరికట్టడంతో పాటు పలు అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. భవిష్యత్తులో బంగారు తెలంగాణ సాధన లక్ష్యంగా నడుంబింగించాలని కోరారు. జిల్లా కలెక్టర్ ఇలంబరిది, ఎస్పీ విష్ణువారియర్, మున్సిపల్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తిలు పాల్గొన్నారు.

మీజిల్స్, రుబెల్లా నివారణకు చర్యలు

- రేపటి నుంచి సెప్టెంబర్ 23 వరకు టీకాల అందచేత
- పాఠశాలలు, అంగన్‌వాడీ, ఆరోగ్యకేంద్రాల్లో టీకాలు వేసేందుకు సన్నాహాలు



ప్రతిజ్ఞ చేస్తున్న వైద్య ఆరోగ్య శాఖాధికారులు, సిబ్బంది

భైంసా: ప్రాణాంతకమైన మీజిల్స్(తట్టు), రుబెల్లా (పొంగు) వ్యాధులను ఆరికట్టేందుకు ప్రభుత్వం చర్యలు నిర్ణయించింది. అందుకు అనుగుణంగా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు చర్యలు చేపట్టారు. మీజిల్స్(తట్టు) ప్రాణాంతక వ్యాధి. ఇది వైరస్ ద్వారా వ్యాపిస్తుందని, ఇది అంగ వైకల్యాన్ని కలిగిస్తుంది. రుబెల్లా(పొంగు) ఇది పిల్లలపై తక్కువ ప్రభావాన్ని చూపుతుంది. దద్దుర్లు, తేలికపాటి జ్వరం, వికారం, కండ్ల కలక దీని లక్షణాలు. ఈ రెండు వ్యాధులను ఒకే టీకాతో ఆరికట్టేందుకు వైద్య శాఖ సన్నాహాలు చేస్తుంది. ఈ బృహత్తర కార్యక్రమాన్ని గురువారం నుంచి జిల్లా వ్యాప్తంగా ప్రారంభం చేయనున్నారు. సెప్టెంబర్ 23వ తేదీ వరకు దాదాపు 5 వారాల పాటు ఈ కార్యక్రమం కొనసాగనుంది. ఈ టీకాలను 9 నెలల నుండి 15 సంవత్సరాలలోపు చిన్నారులకు ఇవ్వనున్నారు. మన దేశంలో మీజిల్స్-రుబెల్లా ఎక్కువ శాతం ఈ వ యస్సు వారికే సోకుతుందని పలు అధ్యయనాల్లో వెల్లడైంది. అందుకే వీరిని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇప్పటికే ఈ టీకా ప్రాధాన్యతను జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యానికి, అంగన్‌వాడీ టీచర్లకు అవగాహన కల్పించారు. టీకాపై కలిగే అపోహలను దూరం చేసేందుకు పలుమార్లు సమీక్ష సమావేశాలను సైతం నిర్వహించారు. జిల్లాలో 9 నెలల నుండి 15 సంవత్సరాల వయస్సు గల చిన్నారులకు టీకాను వేసేందుకు ఆశా కార్యకర్తలకు, ఏఎన్‌ఎంలకు, అంగన్‌వాడీ టీచర్లకు శిక్షణ ఇచ్చారు. ఈ టీకాను జిల్లాలోని 19 ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల్లో, అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో, 80కు పైగా ఉప ఆరోగ్య కేంద్రాల్లో వేయనున్నారు. వీటితో పాటు జిల్లాలోని మొత్తం ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, గురుకుల, మైనార్టీ, ఆశ్రమ, కస్తూర్బా పాఠశాలల్లో వేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. ఈ టీకా వేయించక పోతే మీజిల్స్, రుబెల్లా సోకే అవకాశం ఉంది. ఇది వరకే ఈ టీకాను వేయించినా మళ్లీ వేయించాల్సిందే. దీనివల్ల మీజిల్స్, రుబెల్లాను ఎదుర్కొనే శక్తి లభిస్తుంది. టీకా వేసిన సమయంలో కొద్ది మంది చిన్నారుల్లో ఆందోళన, వికారం కలగవచ్చు. అందుకు బయపడవలసిన అవసరం ఏమి లేదు. విపరీతమైన జ్వరం, అపస్మారక స్థితిలో ఉన్న వారికి, మూర్ఛ వ్యాధి, ఇంకేమైనా జబ్బుతో పరిస్థితి విషమంగా ఉన్న వారికి ఈ వ్యాక్సిన్ వేయించరాదు. గతంలో మీజిల్స్, రుబెల్లా టీకా వలన తీవ్రమైన అలర్జీ, ఇన్ఫెక్షన్‌కు గురైన వారికి ఈ టీకా వేయరాదు.

విజయవంతానికి ప్రతిజ్ఞ..

గురువారం నుంచి ప్రారంభమయ్యే మీజిల్స్, రుబెల్లా టీకాల వేసే కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామని వైద్య ఆరోగ్యశాఖాధికారులు ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. మంగళవారం స్థానిక డిప్యూటీ డీఎం అండ్‌హెచ్‌వో కార్యాలయ పరిధిలోని వైద్య, ఆరోగ్య అధికారులు, సిబ్బందితో డిప్యూటీ డీఎంహెంచ్‌వో మధ్యాహ్నం వేళలో సమావేశమయ్యారు. డిప్యూటీ డీ ఎం అండ్‌హెచ్‌వో డా.మురళీకృష్ణ సారధ్యంలో వారందరూ ఈ కార్యక్రమాన్ని ఎలాంటి లోపాలకు తావు లేకుండా విజయవంతం చేస్తామని ఈ సందర్భంగా వారు ప్రతిజ్ఞ చేశారు.

వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండాలి..

వ్యాధుల పట్ల అవగాహన, చైతన్యంతోనే సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుంది. వ్యాధులు రాకుండా ముందే జాగ్రత్త పడాలి. వ్యాధి సోకిన తొలిదశలోనే గుర్తించి చికిత్స చేయించుకోవాలి. ప్రతి ఒక్కరు వ్యాధుల పట్ల పూర్తి అవగాహన కల్గివుండాలి.

-డా.మురళీకృష్ణ,
డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో, భైంసా.

18న జరిగే బంద్‌కు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలి: బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి



సమావేశంలో పాల్గొన్న బీజేపీ ప్రతినిధులు

భైంసా: జిల్లా కేంద్రమైన నిర్మల్‌లోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలను భీమన్న గుట్ట ప్రాంతంలో నిర్మాణం చేపట్టేందుకు తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 18న నిర్వహించే బంద్‌కు అన్ని వర్గాల ప్రజానీకం సహకరించి విజయవంతం చేయాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యరదర్శి పి.సతీశ్వరరావ్, కేంద్ర విత్తనాభివృద్ధి సంస్థ సభ్యుడు అయ్యన్నగారి భూమన్నలు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక విశ్రాంతి భవనంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. నిర్మల్ పట్టణంలో ప్రస్తుతం అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు సరిపోయేంతగా అనువైన రీతిలో స్థలాలు ఉన్నాయని పేర్కొన్నారు. జిల్లా కేంద్రం ఏర్పాటైన నాటి నుంచి అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ప్రస్తుతం వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన భవనాల్లో సజావుగా కొనసాగుతున్నాయని వివరించారు. ఆదనంగా భవనాలు నిర్మించడానికి సరిపోయేంతగా అన్ని ప్రభుత్వ శాఖలకు చెందిన కార్యాలయాల్లో స్థలాలు ఉన్నాయన్నారు. ఇలాంటి సమయంలో జిల్లా మంత్రివర్యులు తమ అనుచర గణానికి లబ్ధి చేకూర్చే దిశగా చర్యలు చేపట్టి నిర్మల్ పట్టణానికి 5 కిలోమీటర్ల దూరంలోనున్న భీమన్న గుట్ట ప్రాంతానికి ప్రభుత్వ కార్యాలయాలను నిర్మింపచేసేందుకు గాను నిర్ణయం తీసుకున్నాడని ఆరోపించారు. తద్వారా జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన వారు జిల్లా కార్యాలయాలకు రాక పోకలు నిర్వహించాలంటే ఆదనపు అవస్థలు ఎదుర్కొక తప్పదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే క్రమంలో ప్రస్తుతం కొనసాగుతున్న వివిధ ప్రభుత్వ కార్యాలయాల స్థలాలు అన్యాక్రాంతమయ్యే ప్రమాదం పొంచి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అంతే కాకుండా దశాబ్ధాల కాలంగా కొనసాగుతున్న వ్యాపార సంస్థలు దెబ్బతిని ఉపాధి అవకాశాలు దెబ్బతినే పరిస్థితులు నెలకొంటాయన్నారు. ఇందులో భాగంగానే ఈ నెల 18న జిల్లా బంద్‌కు పిలుపునిచ్చినట్లుగా స్పష్టం చేశారు. ప్రభుత్వం ఇకనైనా స్పందించి భీమన్న గుట్ట ప్రాంతానికి ప్రభుత్వ కార్యాలయాల తరలింపు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళనలను మరింత తీవ్రతరం చేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు అంజుకుమార్‌రెడ్డి, అశోక పాఠక్, కార్యదర్శి రవి పాండే, దయానంద్ సూర్య, జిల్లా కోశాధికారి నిజాం వేణుగోపాల్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఆసీఫ్, బీజేవైఎం ప్రతినిధులు టి.సాయినాథ్, బి.మనోజ్, ప్రతినిధులు మహేందర్‌రెడ్డి, లక్ష్మణ్, అల్లకొండ సాయినాథ్‌లు పాల్గొన్నారు.

ఉత్తమ ఉద్యోగుల రాష్ట్ర జాబితాలో జిల్లాకు దక్కని చోటు

భైంసా: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగంగా వివిధ జిల్లాల్లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులలో ఉత్తమ ఉద్యోగుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేసిన జాబితాలో నిర్మల్ జిల్లాకు చోటు దక్కలేదు. రాష్ట్ర సాధారణ పరిపాలన శాఖ (జీపీఎంఅండ్ ఏఅర్) ముఖ్య కార్యదర్శి శాలినీ మిశ్రా సోమవారం జీవో నెంబర్ 1747 ద్వారా స్టేట్ ఎంప్లాయిస్ ఇన్సెంటివ్ స్కీమ్ కింద అవార్డుల కోసం ఉత్తమ ఉద్యోగులను ఎంపిక చేసి జాబితాను విడుదల చేశారు. అయితే ఇందులో ఉమ్మడి జిల్లా పరిధిలోని ఆదిలాబాద్ జిల్లా పరిధిలో ఇద్దరు, మంచిర్యాల జిల్లా పరిధిలో నలుగురు, కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా పరిధి నుంచి ముగ్గురు కలిపి మొత్తం 9 మంది ఎంపికవ్వగా నిర్మల్ జిల్లా పరిధి నుంచి ఒక ఉద్యోగి కూడా చోటు దక్కలేదు. ఆదిలాబాద్ జిల్లా పరిధిలో ఎ.వివేక్ (ఎంఈవో), మంత్రి నారాయణ(జమేదార్), మంచిర్యాల జిల్లా పరిధిలో బి.ప్రభాకర్(డీఎఫ్‌వో), కదారి అనిత(ఎఫ్‌అర్‌వో); కందుల త్రిపాఠి (జూనియర్ అసిస్టెంట్), ఎ.సుదర్శన్(ఆఫీస్ సబార్డినేట్), కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా పరిధిలో కె.కృష్ణయ్య(చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్), సయ్యద్ మతీన్ ఆహ్మద్(ఏఈ), బిజ్జూరి కవిత(ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్) రాష్ట్ర ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికైనా వారిలో ఉన్నారు. స్టేట్ ఎంప్లాయిస్ ఇన్సెంటివ్ స్కీమ్ కింద ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికైన వారికి నగదు పురస్కారాలు, ప్రశంస పత్రాలతో పాటు ఇంక్రిమెంట్లు ఇవ్వనున్నారు. సర్వీస్ రిజిష్టర్‌లో వీరి సేవలను పొందు పరచాలని ప్రభుత్వం నిర్ధేశించింది.





భలే బబుల్స్

గాలి బుడగలను చూస్తే బాల్యం గుర్తొస్తుంది. సరిగ్గా ఆ బాల్యస్మృతులు గుర్తు చేయాలనే ఆలోచనతోనే ఈ బబుల్స్ ప్రాజెక్ట్‌ను ప్రారంభించారు. కొన్ని వేల గాలి (నీటి) బుడగలను గాలిలోకి వదిలే ఈ ప్రాజెక్టుకు 'మెమోరియల్ రీబర్త్' అని పేరు పెట్టారు. హాంకాంగ్‌లోని విక్టోరియా హార్బర్ కేంద్రంగా దీన్ని చేపట్టారు. మూడు మీటర్ల పొడవుండే ఒక ప్రత్యేక యంత్రంపై 50 బబుల్స్‌ను వదిలే పరికరాలను అమర్చారు. వాటిని రకరకాల డైరెక్షన్లలో అమర్చారు. ఈ యంత్రాన్ని హార్బర్ సమీపంలోని సెంటర్‌లో అమర్చారు. ఈ యంత్రంతో ఒక్క నిమిషానికి 10 వేల బబుల్స్‌ను గాలిలోకి వదిలారు. కొన్ని నిమిషాల్లోనే కొన్ని లక్షల బబుల్స్‌తో హార్బర్ మొత్తం నిండిపోయింది. అంతే.... ఆ ప్రాంతమంతా సందర్శకుల కేరింతలతో హడావిడిగా మారింది. ఒక్కసారిగా సందర్శకులు తమ ఫోన్‌లకు పనిచెప్పారు. సెల్ఫీలు దిగుతూ, ఫొటోలు తీస్తూ ఆనందంగా గడిపారు. హార్బర్ బ్యాక్‌డ్రాప్‌లో బబుల్స్‌ను చూస్తూ సందర్శకులు తమ బాల్యస్మృతులను గుర్తుచేసుకున్నారు.

❖ ఒక్క నిమిషానికి 10 వేల బబుల్స్ గాలిలోకి వదిలారు. అంటే 20 నిమిషాల్లో లక్షల గాలి బుడగలు గాలిలో చేరాయి.
❖ హార్బర్ బ్యాక్‌డ్రాప్‌లో బబుల్స్ కనిపించేలా ఏర్పాటు చేయడంతో ఆ ప్రాంతం కనువిందుగా మారింది.
❖ కొన్ని లక్షల బబుల్స్ వదలడంతో హార్బర్ సిటీ మాల్ మొత్తం బబుల్స్‌తో నిండిపోయింది.
❖ ప్రతి 15-20 నిమిషాలకొకసారి 35 లీటర్ల నీటిని కలిపి బబుల్స్ వదిలారు.

ఎవరిదీ ఆలోచన?

జపాన్‌కు చెందిన 47 ఏళ్ల ఒహమాకీ ఆలోచన ఇది. "నా ఎగ్జిబిషన్‌లోని స్పేస్ మొత్తం బబుల్స్‌తో నింపాలనుకున్నాను. సందర్శకులకు కొత్తగా ఏదైనా అందించాలని అనుకున్నాను. ఆ



హాంకాంగ్‌లోని విక్టోరియా హార్బర్... సాయంత్రం సమయం. సందర్శకులతో ఆ ప్రాంతమంతా సందడిగా ఉంది. కార్యక్రమం ఎప్పుడు మొదలవుతుందా అని అందరి ముఖాల్లో ఒకటే టెన్షన్. ఆ సమయం రానే వచ్చింది. ఒక్కసారిగా కొన్ని లక్షల గాలి బుడగలతో హార్బర్ మొత్తం నిండిపోయింది. సందర్శకుల ఆనందాలకు అవధులు లేవు. పిల్లలైతే గాలి బుడగలను పట్టుకుంటూ కేరింతలు కొట్టారు. పెద్దలు ఆ సుందరదృశ్యాన్ని తమ మొబైల్‌లో బంధించారు.

ఆలోచన రూపమే ఈ బబుల్స్. ఒకవేళ బబుల్ మాదిరిగా ప్రపంచం అదృశ్యమైపోతే ఎలా ఉంటుంది? అన్న ఆలోచన రేకెత్తించాలన్నది కూడా కారణమే. పబ్లిక్ ఆర్ట్ ప్రాజెక్ట్‌లో భాగంగా ఈ బబుల్స్‌ను వదిలే ప్రాజెక్ట్‌ను ప్రారంభించాం" అన్నారాయన..

'మెమోరియల్ రీబర్త్' ప్రాజెక్ట్ ఒక్కరోజు మాత్రమే చేస్తున్నారనుకుంటే పొరపాటే. ఆగస్టు 2న ప్రారంభించిన ఈ కార్యక్రమం 20వ తేదీ వరకు కొనసాగుతుంది. అందరు సందర్శకులకూ అవకాశం కల్పించాలని బబుల్స్ ప్రోగ్రామ్‌ను కొనసాగిస్తున్నారు. ఇక్కడ వదిలే బబుల్స్ అన్నీ ఒకేలా ఉండవు. దాదాపు 20 రకాల బబుల్స్ వదులుతుంటారు. రంగు రంగుల బబుల్స్‌తో పిల్లా పెద్దా తేడా లేకుండా అందరూ ఎంజాయ్ చేస్తున్నారట. ఇలా లక్షల కొద్దీ బబుల్స్‌ను గాలిలోకి వదలడం ఇదే మొదటిసారి. ప్రపంచంలో ఎక్కడా కూడా ఇలాంటి ఆర్ట్ ఎగ్జిబిషన్‌ను నిర్వహించలేదట. రోజూ బబుల్స్ వదిలే సమయానికి హార్బర్ ప్రాంతమంతా సందర్శకులతో కిటకిటలాడుతోందట!

చకచకా చెప్పండి

బిరబిర పారే నీటిలో గిరగిరా తిరిగే సుళ్ల
సురసుర కాగే నూనెలో కరకర లాడే మురుకులు

జంతర్‌మంతర్

1. గసంతి ▸ ....
2. విషంశే ▸ ....
3. ఊలయ ▸ ....

జంబ్లింగ్ వర్డ్స్

1. USOP ▸ ....
2. OULD ▸ ....
3. OKBO ▸ ....

పదాలు కనుక్కోండి

E	D	E	P	T	I	G	D	L	O
T	N	R	E	Q	P	N	D	L	S
A	A	O	O	U	I	G	L	S	B
C	E	T	S	F	H	B	F	B	S
S	D	M	C	T	O	O	R	O	R
L	O	R	A	N	U	F	P	T	V
H	W	M	N	C	Q	T	E	S	O
N	W	H	X	O	V	R	P	L	S
D	O	I	A	Z	A	G	U	T	I
L	B	S	T	T	Z	M	A	K	C

FIND FOR FUN CAME CAN CAR AND ARE TOO WHAT

జత పరచండి



- Fire Truck
- Crane
- Ambulance
- Car
- Glider
- Airplane

చుక్కలు కలపండి



టంగ్ ట్విస్టర్స్

1. Whoever slit the sheets is a good sheet slitter.
2. Crush grapes, grapes crush, crush grapes.
3. There was a minimum of cinnamon in the aluminum pan

చెప్పగలరా?

వరుడులో ఉన్నా కానీ గురుడులో లేను
మధులో ఉన్నా కానీ మత్తులో లేను
ఆవులో ఉన్నా కానీ ఆవలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

మీకు తెలుసా?

మనం ప్రతి ఏటా 19.4 బిలియన్ పౌండ్ల ప్లాస్టిక్ చెత్తను సముద్రంలోకి వదులుతున్నాం.

రంగులు వేయండి



నవ్వుల్ నవ్వుల్

రాంబాబు : !!!!!!!!

టీచర్ : స్వెటర్‌ను అలా విసిరి పారేస్తున్నావు. దాని విలువ తెలుసా రా నీకు?

చింటూ : నాకు తెలియదు టీచర్!

టీచర్ : ఒక స్వెటర్ అల్లాలంటే మూడు గొర్రెలు కావాలి తెలుసా?

చింటూ : అవునా టీచర్! గొర్రెలు స్వెటర్లు అల్లుతాయని నాకిప్పటి వరకూ తెలియదు.

టీచర్ : !!!!!!!!

మిస్టర్ మేధావి : రాంబాబూ! నీ పిల్లలు బాగా ఎదిగిపోయారు! ఏరా రాము, సోము మీరు ఏం చేస్తున్నారు ఇప్పుడు?

రాము : నేను ఎస్ఎమ్ఎస్ చేస్తున్నా.

సోము : నేను ఎమ్ఎమ్ఎస్ చేస్తున్నాను.

మిస్టర్ మేధావి : ఎంత ఇబ్బందైనా పిల్లల్ని బాగా చదివిస్తున్నావు రా!

దారి కనుక్కోండి



జవాబులు

జంబ్లింగ్ వర్డ్స్ : 1. SOUP 2. LOUD 3. BOOK
జంతర్‌మంతర్ : 1. సంగతి 2. విశేషం 3. ఊయల
చెప్పగలరా? : వధువు

KIND : JLHJMOCE :: BEST : ------

పోలిక పరీక్ష

మోడల్ - 2

1. **GAME: EmAg :: PLAY : -------**
ఎ) YaLp బి) YAlp సి) yalP డి) ఏదీకాదు
సమాధానం: **ఎ**
వివరణ: Game పదాన్ని అపసవ్య దిశలో మొదట పెద్ద అక్షరం, తదుపరి చిన్న అక్షరం విధానంలో రాశారు. అలాగే PLAYను అపసవ్య దిశలో మొదట పెద్ద అక్షరం, తరవాత చిన్న అక్షరం రాస్తే YaLp సమాధానమవుతుంది.

2. **RENT: UOFS :: SOFT : --------**
ఎ) UHQT బి) VGQT సి) UGPT డి) ఏదీకాదు
సమాధానం: **సి**
వివరణ: RENTకు+1 చేస్తే R +1 = S, E+1 =F, N + 1 = O, T+ 1 = U అంటే SFOU. దీనిని రివర్స్ ఆర్డర్‌లో రాస్తే UOFS అయింది. అలాగే SOFT కు +1 చేస్తే తదుపరి అక్షరాలు S+ 1 = T, O + 1 = P, F + 1 = G, T + 1 = U, అంటే TPGU. దీనిని రివర్స్ ఆర్డర్‌లో రాస్తే UGPT సమాధానమవుతుంది.

3. **KIND : JLHJMOCE :: BEST : ------**
ఎ) ACDERSTU బి) ACDFRTSU
సి) AFCDRSTU డి) ఏదీకాదు
సమాధానం: **బి**
వివరణ: K కు వెనక, తదుపరి అక్షరాలు J L
I కు వెనక, తదుపరి అక్షరాలు H J
N కు వెనక, తదుపరి అక్షరాలు M O
D కు వెనక, తదుపరి అక్షరాలు C E
వీటిని వరసగా రాస్తే JLHJMOCE
అలాగే BEST లోని ప్రతి అక్షరానికి వెనక, తదుపరి అక్షరాలు రాస్తే ACDFRTSU సమాధానమవుతుంది.

4. **FOUND: ENTMC :: GIVEN : -----**
ఎ) FHUDM బి) EGVCM
సి) FHVCM డి) ఏదీకాదు
సమాధానం: **ఎ**
వివరణ: FOUND పదంలోని ప్రతి అక్షరానికి -1 చేయాలి. అంటే అక్షరం వెనక అక్షరం రాయగా
F-1= E, O-1= N, U-1 = T, N-1 = M, D- = C
అంటే ENTMC
అలాగే GIVENలో ప్రతి అక్షరానికి - 1/వెనక అక్షరం రాస్తే
G - 1 = F, I - 1 = H, V - 1 = U, E - 1 = D, N - 1 = M
FHUDM సమాధానమవుతుంది.

5. **SMILE : DKHLR :: EXIST : -------**
ఎ) RSHWD బి) SRHWD
సి) RSHDW డి) ఏదీకాదు
సమాధానం: **బి**
వివరణ: SMILE పదంలోని ప్రతి అక్షరానికి వెనక అక్షరం రాస్తే
S - 1= R, M- 1 = L, I - 1 = H, L- 1 = K, E - 1 = D
అంటే RLHKD దీనిని రివర్స్‌లో రాస్తే DKHLR అయింది. అలాగే EXIST పదంలోని ప్రతి అక్షరానికి వెనక అక్షరం రాసి తరవాత వాటిని రివర్స్‌లో రాస్తే SRHWD సమాధానమవుతుంది.



Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

6. **MAP : 30 :: AIM : --------**
ఎ) 23 బి) 24 సి) 26 డి) ఏదీకాదు
సమాధానం: **ఎ**
వివరణ: MAPలో M అంటే 13వ అక్షరం. A అంటే మొదటి అక్షరం. P అంటే 16వ అక్షరం. 13+1+16= 30. అలాగే AIMలో A అంటే మొదటి అక్షరం, I అంటే 9వ అక్షరం, M అంటే 13వ అక్షరం కాబట్టి 1 + 9 + 13 = 23 సమాధానమవుతుంది.

7. **EXAM: VCZN :: NOTE :-------**
ఎ) MLGV బి) GLVM
సి) GLMV డి) ఏదీకాదు
సమాధానం: **ఎ**
వివరణ: సవ్యదిశలో అయిదో అక్షరం E
అపసవ్య దిశలో అయిదో అక్షరం V
సవ్యదిశలో 24వ అక్షరం X
అపసవ్యదిశలో 24వ అక్షరం C
సవ్యదిశలో మొదటి అక్షరం A
అపసవ్యదిశలో మొదటి అక్షరం Z
సవ్యదిశలో 13వ అక్షరం M
అపసవ్యదిశలో 13వ అక్షరం N
అలాగే NOTEకు అపసవ్యదిశలో ఆయా సంఖ్యల అక్షరాలు రాస్తే MLGV సమాధానమవుతుంది

8. **CALM : 158 :: LONG: --------**
ఎ) 130 బి) 148 సి) 120 డి) ఏదీకాదు
సమాధానం: **సి**
వివరణ: అపసవ్యదిశలో 24 వ అక్షరం C
అపసవ్యదిశలో 26 వ అక్షరం A
అపసవ్యదిశలో 15 వ అక్షరం L
అపసవ్యదిశలో 14వ అక్షరం M
24 + 26 + 15 + 14 = 79. దీనికి రెట్టింపు 158
అలాగే LONG లోని అక్షరాలకు అపసవ్యదిశలో సంఖ్యలు వరసగా
15 + 12 + 13 + 20 = 60. దీనికి రెట్టింపు 120

9. **PARTNER: OBPUKFN :: CREATOR : --------**
ఎ) BSCBNPQ బి) BSCBQPN
సి) BBCSPQN డి) ఏదీకాదు
సమాధానం: **బి**
వివరణ:

16	1	18	20	14	15	18	3	18	5	1	20	15	18
P	A	R	T	N	E	R	C	R	E	A	T	O	R
-1	+1	-2	+1	-3	+1	-4	-1	+1	-2	+1	-3	+1	-4
O	B	P	U	K	F	N	B	S	C	B	Q	P	N
15	2	16	21	11	6	14	2	19	3	2	17	16	4

10. **MISTAKE : IAEMSTK :: TEACHER: --------**
ఎ) EAETCHR బి) TACHEER
సి) ACETEHE డి) ఏదీకాదు
సమాధానం: **ఎ**
వివరణ: MISTAKE పదంలో అచ్చులకు (A, E, I, O, U) సంబంధించిన అక్షరాలను ముందుగా, తదుపరి మిగిలిన అక్షరాలు రాసారు. అలాగే TEACHER పదంలో అచ్చుల అక్షరాలు ముందుగా రాసి తరవాత మిగిలిన అక్షరాలు రాస్తే EAETCHR సమాధానమవుతుంది

11. **COUSIN: NSOCUI :: REASON:--------**
ఎ) NRSEAO బి) AESONR
సి) NSERAO డి) ఏదీకాదు
సమాధానం: **సి**
వివరణ:

1	2	3	4	5	6	6	4	2	1	3	5
C	O	U	S	I	N	N	S	O	C	U	I
1	2	3	4	5	6	6	4	2	1	3	5
R	E	A	S	O	N	N	S	E	R	A	O

12. **KING : TMRP :: NIKE : ------**
ఎ) PRVM బి) VPRM సి) PRMY d) ఏదీకాదు
సమాధానం: **బి**
వివరణ: KING పదాన్ని రివర్స్‌లో రాస్తే GNIK ఇప్పుడు
సవ్య దిశలో ఏడో అక్షరం G
అపసవ్యదిశలో ఏడో అక్షరం T
సవ్యదిశలో 14వ అక్షరం N
అపసవ్యదిశలో 14వ అక్షరం M
సవ్యదిశలో 9వ అక్షరం I
అపసవ్యదిశలో 9వ అక్షరం R
సవ్యదిశలో 11వ అక్షరం K
అపసవ్యదిశలో 11వ అక్షరం P
ఇప్పుడు KING పదం TMRP గా మారింది
అలాగే NIKE పదాన్ని రివర్స్‌లో రాయగా EKIN వస్తుంది. ఇప్పుడు
సవ్యదిశలో 5వ అక్షరం E
అపసవ్యదిశలో 5వ అక్షరం V
సవ్యదిశలో 11వ అక్షరం K
అపసవ్యదిశలో 11వ అక్షరం P
సవ్యదిశలో 9వ అక్షరం I
అపసవ్యదిశలో 9వ అక్షరం R
సవ్యదిశలో 14వ అక్షరం N
అపసవ్యదిశలో 14వ అక్షరం M
కాబట్టి VPRM సమాధానమవుతుంది

13. **EAR : 90 :: BIG : --------**
ఎ) 126 బి) 128 సి) 104 డి) 118
సమాధానం: **ఎ**
వివరణ: EAR పదంలో వర్ణమాల ప్రకారం E అంటే 5వ అక్షరం. A అంటే మొదటి అక్షరం. R అంటే 18వ అక్షరం. 5, 1, 18 లను గుణించగా 90 వస్తుంది. అలాగే BIG పదంలో B అంటే 2వ అక్షరం, I అంటే 9వ అక్షరం, G అంటే 7వ అక్షరం. 2, 9, 7 లను గుణించగా 126 వస్తుంది. సమాధానం 126

14. **SMILE : TOLPJ :: LAUGH : --------**
ఎ) CKMMX బి) MCXKM
సి) CXKMM డి) ఏదీకాదు
సమాధానం: **బి**
వివరణ:

19	13	9	12	5	12	1	21	7	8
S	M	I	L	E	L	A	U	G	H
+1	+2	+3	+4	+5	+1	+2	+3	+4	+5
T	O	L	P	J	M	C	X	K	M
20	15	12	16	10	13	3	24	11	13

15. **ICE: HAB::BIG : -------**
ఎ) AGD బి) DAG సి) GAD డి) ఏదీకాదు
సమాధానం: **ఎ**
వివరణ:

9	3	5	2	9	7
I	C	E	B	I	G
-1	-2	-3	-1	-2	-3
H	A	B	A	G	D
8	1	2	1	7	4

16. **TABLE : UDGSN :: CHAIR: ----------**
ఎ) DKERAG బి) DKFPA
సి) DKFPZ డి) ఏదీకాదు
సమాధానం: **బి**
వివరణ:

20	1	2	12	5	3	8	1	9	18
T	A	B	L	E	C	H	A	I	R
+1	+3	+5	+7	+9	+1	+3	+5	+7	+9
U	D	G	S	N	D	K	F	P	A
21	4	7	19	14	4	11	6	16	27

గమనిక: Z తరవాత A ను 27వ అక్షరంగా భావిస్తారు

మోడల్ - 3

సంఖ్యలతో పోలిక పరీక్ష

ఈ విభాగానికి సంబంధించిన ప్రశ్నల్లో ఒక అంకెను దానికి ఒక రకమైన సంబంధాన్ని ఇస్తారు. మరో అంకె ఇచ్చి ఆ అంకెకు కూడా అలాంటి సంబంధాన్నే తెలపమని అడుగుతారు.

1. **5: 125 :: 7: --------**
ఎ) 348 బి) 369 సి) 343 డి) 386
సమాధానం: **సి**
వివరణ: 5కి ఘనం 125 అలాగే 7 కి ఘనం 343

2. **11: 132 :: 14 : -------**
ఎ) 210 బి) 228 సి) 232 డి) 248
సమాధానం: **ఎ**
వివరణ: $11^2 + 11 = 121 + 11 = 132$ అలాగే $14^2 + 14 = 196 + 14 = 210$

3. **20:44:: 35: ---------**
ఎ) 85 బి) 74 సి) 88 డి) 92
సమాధానం: **బి**
వివరణ: 20 x 2 +4 = 44 అలాగే 35 x 2 +4 = 74 సమాధానమవుతుంది

4. **5:120:: 8: --------**
ఎ) 502 బి) 512 సి) 508 డి) 504
సమాధానం: **డి**
వివరణ: 5 ఘనం $5^3 - 5 = 125 - 5 = 120$ అలాగే $8^3 - 8 = 512 - 8 = 504$

5. **3:27 :: 5: --------**
ఎ) 120 బి) 125 సి) 315 డి) 425
సమాధానం: **బి**
వివరణ: 27 అనేది 3కి ఘనం అలాగే 125 అనేది 5కి ఘనం

6. **I + K : 60 :: L + T : ---------**
ఎ) 96 బి) 99 సి) 105 డి) 120
సమాధానం: **ఎ**
వివరణ: I + K అంటే 9 + 11 = 20. 20x3 = 60
I అంటే 9వ అక్షరం, K అంటే 11 వ అక్షరం అలాగే
L + T అంటే 12 + 20 = 32. 32x 3= 96
L అంటే 12 వ అక్షరం, T అంటే 20 వ అక్షరం

7. **3: 81 :: 4 : ---------**
ఎ) 196 బి) 240 సి) 128 డి) 256
సమాధానం: **డి**
వివరణ: 3 x 3 x3 x 3 = 81 అలాగే 4 x 4 x 4 x 4 = 256

ఉద్యోగాలు

ముంబై పోర్ట్ ట్రస్ట్

ముంబై పోర్ట్ ట్రస్ట్ స్పోర్ట్స్ క్లబ్ - **స్పోర్ట్స్ ట్రైనీల** భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు: 56**
గేమ్స్ వారీ ఖాళీలు: అథ్లెటిక్స్ 5, షటిల్ బ్యాడ్మింటన్ 3, బాడీ బిల్డింగ్ 2, క్రికెట్ 8, ఫుట్‌బాల్ 9, హాకీ 9, కబడ్డీ 7, టేబుల్ టెన్నిస్ 2, వాలీబాల్ 6, వెయిట్ లిఫ్టింగ్ 5
అర్హత: ఆయా స్పోర్ట్స్ విభాగాలకు సంబంధించి జాతీయ/ అంతర్జాతీయ స్థాయుల్లో (2014, 2015, 2016 సంవత్సరాల్లో) పార్టిసిపేట్ చేసి ఉండాలి.
వయసు: ఆగస్టు 10 నాటికి 18 నుంచి 26 ఏళ్ల మధ్య ఉండాలి. ఎంపికైన ట్రైనీ స్పోర్ట్స్ అభ్యర్థులకు స్టయిపెండ్ కింద నెలకు రూ.15,000 + కిట్ రూ.10,000(ఏడాదికి) + మెడిక్లెయిమ్ + యాక్సిడెంట్ ఇన్సూర్యూరెన్స్ రూ.3,500(ఏడాదికి) చెల్లిస్తారు. షేరింగ్ బేసిస్ మీద నివాస సౌకర్యం కల్పిస్తారు.
దరఖాస్తు ఫీజు: రూ.100
ఆఫ్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 31
చిరునామా: Jt General Secretary Mumbai Port Trust Sports Club, 2nd Floor, Railway Managers Building, Ramjibhai Jamani Marg, Near Vasant hotel, Ballard Estate, Mumbai - 400001
వెబ్‌సైట్: http://mumbaiport.gov.in

నిట్ రూర్కెలా

రూర్కెలాలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (నిట్)- **టీచింగ్ పోస్టుల** భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు: 203**
పోస్టులు: ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్
అర్హత: బిఇ/ బిటెక్/ బిఆర్క్/ ఎం ఆర్క్/ ఎంబిఏ/ పీజీడిబిఎంతోపాటు పిహెచ్‌డి పూర్తిచేసి ఉండాలి.
ఎంపిక: రాత పరీక్ష, టెక్నికల్, పర్సనల్ ఇంటర్వ్యూ
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 11
వెబ్‌సైట్: www.nitrkl.ac.in

ప్రాథమిక హక్కులను రాజ్యాంగంలో ఎక్కడ పొందుపరిచారు?


ప్రాథమిక హక్కులు

1. మానవుడు సంపూర్ణంగా, పరిపూర్ణంగా సర్వతోముఖాభివృద్ధి చెందడానికి ఏవి ఉపయోగపడతాయి?
ఎ) ప్రాథమిక హక్కులు బి) ప్రాథమిక విధులు
సి) ఆదేశిక సూత్రాలు డి) ఏదీకాదు
2. ఒక రాజ్యం లక్షణం, స్వభావం అది ప్రజలకు అందించే హక్కుల ఆధారంగా తెలుస్తుందని ఎవరు పేర్కొన్నారు?
ఎ) మహాత్మాగాంధీ బి) నెహ్రూ
సి) హెచ్.జె.లాస్కీ డి) జె.డబ్ల్యూ.గార్నర్
3. ప్రాథమిక హక్కులు సాధారణ చట్టాల కంటే అత్యున్నతమైనవి అని పేర్కొన్న సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి?
ఎ) హెచ్.జె.కానియా బి) కె.జి.బాలకృష్ణన్
సి) పతంజలిశాస్త్రి డి) ఎవరూ కాదు
4. జాతీయ ఉద్యమ కాలంలో 'స్వరాజ్' అనే బిల్లును (1895) ప్రతిపాదించి అందులో భారతీయులకు 'వాక్, భావ ప్రకటన' స్వేచ్ఛలను అందించాలని తొలిసారి డిమాండ్ చేసింది?
ఎ) అనిబిసెంట్ బి) మహాత్మాగాంధీ
సి) సర్దార్ వల్లభాయ్ పటేల్ డి) తిలక్
5. 1925లో 'Common wealth of India' అనే బిల్లును ప్రతిపాదించి అందులో ఐరిష్ రిపబ్లికన్లకు అందించిన హక్కులను భారతీయులకు కూడా ఇవ్వాలని డిమాండ్ చేసింది ఎవరు?
ఎ) అనిబిసెంట్ బి) బాలగంగాధర్ తిలక్
సి) గాంధీ డి) సర్దార్ వల్లభాయ్ పటేల్
6. భారతీయులకు ప్రాథమిక హక్కులు కల్పించాలని ఏ సమావేశంలో భారత జాతీయ కాంగ్రెస్ (1931) తొలిసారిగా డిమాండ్ చేసింది?
ఎ) మద్రాస్ సమావేశం బి) కరాచీ సమావేశం
సి) కలకత్తా సమావేశం డి) ఏదీకాదు
7. 1935 భారత ప్రభుత్వ చట్టంలో కొన్ని ప్రాథమిక హక్కులను బ్రిటిషర్లు భారతీయులకు అందిస్తుండగా అడ్డుకొన్నవారు?
ఎ) మింటో - మార్లే బి) మాంటెగ్ - చెమ్స్‌ఫర్డ్
సి) లార్డ్ రీడింగ్ - సర్‌జాన్ సైమన్
డి) గాంధీ - అంబేద్కర్
8. 1944-45లో ప్రాథమిక హక్కుల పరిశీలనపై జాతీయ కాంగ్రెస్ ఎవరి అధ్యక్షతన ఒక సమన్వయ సంఘాన్ని ఏర్పాటు చేసింది?
ఎ) సర్ తేజ్‌బహదూర్ సప్రూ బి) పటేల్
సి) అనిబిసెంట్ డి) బాలగంగాధర్ తిలక్
9. రాజ్యాంగ పరిషత్తు ఎవరి అధ్యక్షతన ప్రాథమిక హక్కుల సలహా సంఘాన్ని ఏర్పాటు చేసింది?
ఎ) జె.బి.కృపలాని బి) బి.ఎన్.రావ్
సి) నెహ్రూ డి) సర్దార్ వల్లభాయ్ పటేల్
10. ప్రాథమిక హక్కుల సలహా సంఘాన్ని రాజ్యాంగ పరిషత్తు ఎప్పుడు ఏర్పాటు చేసింది?
ఎ) 1946 బి) 1947 సి) 1948 డి) 1949
11. ప్రాథమిక హక్కుల సలహా సంఘంలో సభ్యుల సంఖ్య?
ఎ) 54 బి) 64 సి) 55 డి) 65
12. ప్రాథమిక హక్కుల ఉపసలహా సంఘం అధ్యక్షుడు?
ఎ) బి.ఎన్.రావ్ బి) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్
సి) కె.ఎం.మున్షీ డి) జె.బి.కృపలాని
13. ప్రాథమిక హక్కులను రాజ్యాంగ నిర్మాతలు ఏ దేశ రాజ్యాంగం నుంచి స్వీకరించారు?
ఎ) అమెరికా బి) రష్యా సి) ఫ్రాన్స్ డి) ఐర్లాండ్
14. ప్రాథమిక హక్కులను రాజ్యాంగంలో ఎక్కడ పొందుపరిచారు?
ఎ) 1వ భాగం 1-4 ఆర్టికల్స్
బి) 2వ భాగం 5-11 ఆర్టికల్స్
సి) 3వ భాగం 12-35 ఆర్టికల్స్
డి) 4వ భాగం 36-51 ఆర్టికల్స్
15. జాతీయ అత్యవసర పరిస్థితుల్లో ప్రాథమిక హక్కులను తాత్కాలికంగా రద్దు చేసే అధికారం ఎవరికి ఉంది?
ఎ) పార్లమెంట్ బి) రాష్ట్రపతి
సి) సుప్రీంకోర్టు డి) కేంద్ర ప్రభుత్వం
16. ఏ ప్రాథమిక హక్కు ఐదు అధికరణలను కలిగి ఉంది?
ఎ) సమానత్వపు హక్కు
బి) స్వాతంత్ర్యపు హక్కు
సి) మతస్వాతంత్ర్యపు హక్కు
డి) పీడనాన్ని నిరోధించే హక్కు
17. రాజ్యాంగం పౌరుడికి కల్పించిన ప్రాథమిక హక్కులు ఎన్ని?
ఎ) 5 బి) 6 సి) 7 డి) 8


కొమ్ము సుందర్‌రాజు

18. ఆస్తి హక్కును ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా ప్రాథమిక హక్కుల జాబితా నుంచి తొలగించారు?
ఎ) 1976, 42వ రాజ్యాంగ సవరణ చట్టం
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ చట్టం
సి) 1956, 7వ రాజ్యాంగ సవరణ చట్టం
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ చట్టం
19. ప్రస్తుతం ఆస్తిహక్కును చట్టబద్ధమైన హక్కుగా మారుస్తూ ఏ అధికరణంలో పొందుపరిచారు?
ఎ) 31వ అధికరణం బి) 31(ఎ)వ అధికరణం
సి) 300వ అధికరణం డి) 300(ఎ)వ అధికరణం

జనరల్ స్టడీస్ - ఇండియన్ పాలిటీ



20. ఏ అధికరణం భారత పౌరులకు ఆరు రకాల ప్రాథమిక స్వేచ్ఛలను ప్రసాదిస్తుంది?
ఎ) 14వ అధికరణం బి) 17వ అధికరణం
సి) 19వ అధికరణం డి) 21వ అధికరణం
21. వాక్, భావప్రకటన స్వేచ్ఛలను ఏ అధికరణం తెలుపుతుంది?
ఎ) 19(1-ఎ) బి) 19(1-బి) సి) 19(1-సి) డి) 19(1-డి)
22. చలనచిత్రాలు, వార్తాపత్రికలు, నవలలు ఏ అధికరణం ద్వారా భావప్రకటన వ్యక్త పరచవచ్చు?
ఎ) 18వ బి) 19(1-ఎ) సి) 21వ డి) 21(ఎ)
23. జీవించే హక్కు గురించి తెలిపే అధికరణం?
ఎ) 19వ బి) 20వ సి) 21వ డి) 22వ
24. ఏ ఒక్క పౌరుడిని 'చట్టం పేర్కొన్న పద్ధతి మినహా' మరోవిధంగా అతడి జీవనానికి, స్వేచ్ఛకు భంగం కల్గించరాదు అని తెలిపే అధికరణం?
ఎ) 21వ బి) 22వ సి) 23వ డి) 24వ
25. 6-14 ఏళ్లలోపు బాలబాలికలకు ఉచిత, నిర్బంధ విద్యను అందించాలని తెలిపే అధికరణం?
ఎ) 20వ బి) 20(ఎ) సి) 21వ డి) 21(ఎ)
26. ఏ రాజ్యాంగ సవరణ ద్వారా 21(ఎ) అర్టికల్‌ని రాజ్యాంగంలో చేర్చారు?
ఎ) 1976, 42వ రాజ్యాంగ సవరణ
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
సి) 2001, 85వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ
27. నిర్బంధంలోకి తీసుకొన్న వ్యక్తిని 24 గంటల లోపు సమీప న్యాయస్థానం, న్యాయమూర్తి ముందు హాజరుపరచాలని తెలిపే అధికరణం?
ఎ) 20వ బి) 21వ సి) 22వ డి) 23వ
28. మానవ అక్రమ రవాణా, వెట్టిచాకిరి వంటి అమానుష చర్యలు నిషేధమని తెలిపే ప్రాథమిక హక్కు?
ఎ) సమానత్వపు హక్కు బి) స్వాతంత్ర్యపు హక్కు
సి) మతస్వాతంత్ర్యపు హక్కు
డి) పీడనాన్ని నిరోధించే హక్కు
29. అస్పృశ్యత నివారణను తెలిపే అధికరణం?
ఎ) 17వ బి) 18వ సి) 19వ డి) 20వ
30. అమల్లో ఉన్న చట్టాన్ని అతిక్రమించనిదే ఏ ఒక్క వ్యక్తిని దోషిగా పరిగణించరాదని తెలిపే అధికరణం?
ఎ) 19వ బి) 20వ సి) 21వ డి) 22వ
31. అత్యవసర పరిస్థితి కాలంలో సైతం రద్దుకాని అధికరణలు?
ఎ) 17, 18 బి) 19వ సి) 20, 21 డి) 23, 24
32. స్త్రీలు, బాలబాలికల అక్రమ రవాణా నిరోధక చట్టాన్ని ఎప్పుడు రూపొందించారు?
ఎ) 1956 బి) 1975 సి) 1986 డి) 2002
33. ప్రభుత్వం నిషేధించిన సంస్థలు, సంఘాలను ఏర్పాటు చేసుకోరాదని తెలిపే అధికరణం?
ఎ) 19(1-ఎ) బి) 19(1-బి) సి) 19(1-సి) డి) 19(1-డి)
34. భారతదేశంలో ప్రధాని మొదలుకొని సామాన్య పౌరుడి వరకు చట్టం దృష్టిలో అందరూ సమానులే అని తెలిపే అధికరణం?
ఎ) 14వ బి) 15వ సి) 16వ డి) 17వ
35. 'అస్పృశ్యత' పదాన్ని ఉపయోగించరాదని ఏ హైకోర్టు తీర్పు ఇచ్చింది?
ఎ) మద్రాస్ బి) మైసూరు
సి) బొంబాయి డి) ఢిల్లీ
36. ఆయుధాలు ధరించకుండా, శాంతియుతంగా సమావేశాలను ఏర్పాటు చేసుకొనే స్వేచ్ఛను ఏ అధికరణం ద్వారా కల్పించారు?
ఎ) 19(1-ఎ) బి) 19వ సి) 19(1-బి) డి) 19(1-డి)
37. ప్రతి పౌరుడు భారతదేశంలోని ఏ ప్రాంతంలోనైనా స్థిర నివాసం ఏర్పాటు చేసుకోవచ్చు. కానీ జమ్మూకశ్మీర్, గిరిజన ప్రాంతాల్లో స్థిర నివాసం ఏర్పాటు చేసుకోరాదు అని తెలిపే అధికరణం?
ఎ) 19(1-ఎ) బి) 19(1-సి) సి) 19(1-డి) డి) 19(1-ఇ)
38. మతవ్యాప్తి, మత అభివృద్ధికి ఖర్చు చేసిన వ్యయంపై పన్నులు చెల్లించనక్కరలేదు అని తెలిపే అధికరణం?
ఎ) 27వ బి) 28వ సి) 29వ డి) 30వ
39. మైనార్టీలు విద్యా సంస్థలను ఏర్పాటు చేసుకోవచ్చు అని తెలిపే అధికరణం?
ఎ) 30వ బి) 31వ సి) 31(ఎ) డి) 31(బి)
40. ప్రాథమిక హక్కులకు భంగం వాటిల్లినప్పుడు పౌరుడు ఏ అధికరణం ప్రకారం సుప్రీం కోర్టును ఆశ్రయించవచ్చు?
ఎ) 30వ బి) 31వ సి) 32వ డి) 33వ
41. ప్రాణరక్షణ గురించి తెలిపే ఆర్టికల్?
ఎ) 17వ బి) 19వ సి) 20వ డి) 21వ
42. ఆస్తి హక్కు(31వ అధికరణం)పై సవరణ, పరిమితులను విధించే అధికారం 368 అధికరణం ప్రకారం పార్లమెంట్‌కు లేదు అని సుప్రీంకోర్టు ఏ కేసులో తీర్పు ఇచ్చింది?
ఎ) గోలక్‌నాథ్ Vs పంజాబ్ (1967)
బి) కేశవానందభారతి Vs కేరళ(1973)
సి) మినర్వామిల్స్ Vs ఢిల్లీ(1980)
డి) ఎ.కె.గోపాలన్ Vs మైసూర్(1950)
43. నిర్బంధించిన వ్యక్తిని 24 గంటల్లోపు కోర్టుకు హాజరుపరిచే రిట్?
ఎ) హెబియస్ కార్పస్ బి) మాండమస్
సి) ప్రొహిబిషన్ డి) సెర్షియోరరీ
44. మత స్వేచ్ఛ గురించి తెలిపే అధికరణం?
ఎ) 23వ బి) 24వ సి) 25వ డి) 29వ
45. ఏ అధికరణం ప్రకారం బలహీన వర్గాలు తమ భాష, సంస్కృతులను పరిరక్షించుకోవచ్చు?
ఎ) 29వ బి) 30వ సి) 31వ డి) 32వ
46. పార్లమెంట్, శాసనసభ్యులు రూపొందించే చట్టాలు ప్రాథమిక హక్కులకు విరుద్ధంగా ఉంటే అవి చెల్లవని తెలిపే అధికరణం?
ఎ) 12వ బి) 13వ సి) 14వ డి) 15వ
47. నేరం రుజువు కానిదే శిక్ష విధించరాదని తెలిపే అధికరణం?
ఎ) 19వ బి) 20వ సి) 21వ డి) 22వ
48. సాయుధ దళాల ప్రాథమిక హక్కులపై ఎవరు షరతులు విధిస్తారు?
ఎ) రాష్ట్రపతి బి) రక్షణశాఖ
సి) సుప్రీంకోర్టు డి) పార్లమెంట్
49. అర్హత లేకుండా పదవిలో కొనసాగడాన్ని నివారించే రిట్?
ఎ) హెబియస్ కార్పస్ బి) మాండమస్
సి) ప్రొహిబిషన్ డి) కో-వారెంట్
50. భారత రాజ్యాంగ చరిత్రలో స్వేచ్ఛ హక్కుకు సంబంధించి తొలి కేసు?
ఎ) ఎ.కె.గోపాలన్ Vs మైసూరు(1950)
బి) మేనకాగాంధీ కేసు(1978)
సి) గోలక్‌నాథ్ Vs పంజాబ్(1967)
డి) కేశవానందభారతి Vs కేరళ(1973)

సమాధానాలు

1) ఎ	9) డి	17) బి	25) డి	34) ఎ	43) ఎ
2) సి	10) బి	18) బి	26) డి	35) బి	44) సి
3) సి	11) సి	19) డి	27) సి	36) సి	45) ఎ
4) డి	12) డి	20) సి	28) డి	37) డి	46) బి
5) ఎ	13) ఎ	21) ఎ	29) ఎ	38) ఎ	47) బి
6) బి	14) సి	22) బి	30) బి	39) ఎ	48) డి
7) సి	15) బి	23) సి	31) సి	40) సి	49) డి
8) ఎ	16) ఎ	24) ఎ	32) ఎ	41) డి	50) ఎ
			33) సి	42) ఎ	

ఉద్యోగాలు

ఐఐఎస్ఇఆర్‌బి

భోపాల్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (ఐఐఎస్ఇఆర్‌బి)- **నాన్ టీచింగ్ పోస్టుల** భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 10
పోస్టులు: డిప్యూటీ రిజిస్ట్రార్ 1, సీనియర్ సైంటిఫిక్ ఆఫీసర్ 1, సైంటిఫిక్ ఆఫీసర్ (ఫిజిక్స్) 1, మెడికల్ ఆఫీసర్ 1, టెక్నికల్ సూపరింటెండెంట్ (కంప్యూటర్ సైన్స్) 1, సైంటిఫిక్ సూపరింటెండెంట్ (బయాలజీ) 1, అసిస్టెంట్ ఇంజనీర్ (సివిల్) 1, టెక్నికల్ అసిస్టెంట్ 1, అసిస్టెంట్ సెక్యూరిటీ ఆఫీసర్ 1, ఆఫీస్ అసిస్టెంట్ (లీగల్) 1
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 8
వెబ్‌సైట్: http://recruitment.iiserb.ac.in/IIS-ERB

యూపీఎస్సీ

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **ఖాళీలు:** 54
పోస్టులు - ఖాళీలు: అసిస్టెంట్ డైరెక్టర్ - కెమిస్ట్రీ 1, అసిస్టెంట్ ఇంజనీర్ 3, స్పెషలిస్ట్ గ్రేడ్ 3 అసిస్టెంట్ ప్రొఫెసర్ 37, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ 6, డ్రిల్లర్ ఇన్‌ఛార్జ్ 5, లెక్చరర్ 2
అర్హత: పోస్టును అనుసరించి బిఇ/ బిటెక్/ ఎమ్మెస్సీ/ ఎంబిబిఎస్/ ఎండి/ ఎమ్మెస్/ డిఎం/ ఎంసిహెచ్ ఉత్తీర్ణతతోపాటు సంబంధిత రంగంలో కనీసానుభవం ఉండాలి. **ఎంపిక:** రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: www.upsconline.nic.in

నీతి ఆయోగ్

నేషనల్ ఇన్‌స్టిట్యూషన్ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా ఆయోగ్ (నీతి ఆయోగ్)- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు:** 173
పోస్టులు - ఖాళీలు: అడ్వైజర్/ సీనియర్ అడ్వైజర్ 7, జాయింట్ అడ్వైజర్ (ఫ్లెక్సీబుల్) 19, డిప్యూటీ అడ్వైజర్ (ఫ్లెక్సీబుల్) 19, సీనియర్ రీసెర్చ్ ఆఫీసర్ 28, రీసెర్చ్ ఆఫీసర్ (ఫ్లెక్సీబుల్) 28, ఎకనామిక్ ఆఫీసర్ (ఫ్లెక్సీబుల్) 28, ఎకనామిక్ ఆఫీసర్ 44
అర్హత: పోస్టును అనుసరించి పీజీ/ ఎంబిబిఎస్
వయసు: 26 నుంచి 50 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 25, 2017
వెబ్‌సైట్: www.niti.gov.in

HIT.. SUPERHIT.. నేడే చూడండి



శాంతి 70 - నారాయణగూడ 11.15,2.15,6.00,9.00

అర్జున్ 70 ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

ప్రశాంత్ 70 - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

SVC **మహాలక్ష్మి** కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
సంపూర్ణ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
శ్రీదేవి - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00
నాగేంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
రాజ్యలక్ష్మి ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
రంగ ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
శారద - కాప్రా 11.00,2.00,6.00,9.00
శ్రీరామ - బహదూర్‌పుర 11.30,2.30,6.00,9.00
సంతోష్ - ఆబిడ్స్ 11.30,2.30,6.00,9.15
స్వప్న ఎ/సి - కాటేదాన్ 2.15,9.00

సత్యం ఎ/సి - అమీర్‌పేట 11.45,2.45,6.45,9.45
వైజయంతి - నాచారం 11.00,2.00,6.00,9.00
అలంకార్ - లంగర్‌హౌజ్ 11.00,2.00,6.00,9.00
సాయిరంగ - మియాపూర్ 11.00,2.00,6.00,9.00
విమల్ - బాలానగర్ 11.15,2.15,6.15,9.15
కళ్యాణి - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00
శ్రీదేవి - చిలకలగూడ 11.15,2.15,6.15,9.15
సెన్సేషన్ ఇస్నోమ్నియ - ఖైరతాబాద్ 11.00,2.00
యాదగిరి - సంతోష్‌నగర్ 11.15,2.30,6.00,9.15
శివరంజని డీలక్స్ - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00
ముకుంద్ - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

ASIAN LAXMIKALA CINEPRIDE - మూసాపేట్ 11.00,2.15,6.00,9.15
ASIAN SPB MULTIPLEX KUKATPALLY - కూకట్‌పల్లి 10.40,1.40,7.15,10.40
ASIAN ATTAPUR - అత్తాపూర్ 10.30,1.30,4.30,7.30,10.30
ASIAN RADHIKA MULTIPLEX KAPRA - కాప్రా 10.40,1.25,4.30,10.30
ASIAN SHIVA GANGA - దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.00
ASIAN CINE SQUARE UPPAL - ఉప్పల్ 10.45,1.25,4.30,7.40,10.25,10.40
PRASADS ఎన్.టి.ఆర్ గార్డెన్స్ - 9.00,11.00,12.00,5.00,5.15,7.45,10.30,10.45
PVR INORBIT MALL 10.20,11.25,1.30,4.40,7.50,11.00
PVR RK CINEPLEX ఎ/సి - 10.00,4.10,7.40,11.10
PVR CENTRAL MALL 10.10,1.20,4.20,7.50,11.00
PVR FORUM MALL 10.20,11.30,12.40,1.30,4.40,5.15,7.50,10.20,11.00
INOX GVK ONE 10.00,11.00,1.10,4.20,7.30,10.00,10.40
INOX 10.00,1.00,4.05,7.10,10.15
Cinemas AMEERPET 10.00,1.00,4.10,7.15,10.25
Cinemas SHAMEERPET ఎ/సి - 10.00,1.00,7.10,10.20
Cinépolis KUKATPALLY 10.00,1.05,4.10,5.00,7.15,10.20
Cinépolis CCPL MALKAJGIRI 10.00,1.05,4.10,7.15,8.00,10.20
Cinépolis ATTAPUR 10.00,11.00,1.05,4.10,7.15,10.20,11.00
TIVOLI SECUNDERABAD ఎ/సి - 10.40,1.50,4.40,10.50
Cine Planet కొంపల్లి 10.20,1.30,4.20,7.15,10.30
10.50,1.50,8.00,11.00
ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ 2.00,6.15,9.00
BVK MULTIPLEX L.B.NAGAR 10.45,1.45,4.45,10.30
ASIAN - హన్మకొండ 10.30,4.25,10.15
GEETHA ASIAN - నిజామాబాద్ 10.40,1.30,7.40,10.30
- వరంగల్ 9.50,12.55,1.00,4.05,7.15,10.15,10.25
SVC ప్రతిమ - కరీంనగర్ 1.50,4.40

BLOCKBUSTER నేడే చూడండి



PRASADS 10.15,1.15,4.15,7.15,10.15

PVR CINEMAS INORBIT MALL 10.05,12.50,4.00,7.10,10.20

PVR CINEMAS RK COMPLEX బంజారాహిల్స్ - 10.20,1.20,7.45

PVR CINEMAS CENTRAL MALL ఎ/సి - 10.00,4.10,7.20,10.30

PVR CINEMAS FROUM MALL 10.00,11.15,1.10,4.20,7.30,10.40

INOX LIVE THE MOVIE GVK One Mall 10.10,1.10,4.10,7.10,10.15

INOX LIVE THE MOVIE M.P. Mall KACHIGUDA ఎ/సి - 10.10,4.05,10.00

BIG Cinemas you matter! AMEERPET 10.50,1.30,7.50,10.50

BIG Cinemas you matter! SHAMEERPET ఎ/సి - 10.10,4.20,7.20

Cinépolis KUKATPALLY కూకట్‌పల్లి 11.00,1.30,7.55

Cinépolis CCPL - MALKAJGIRI మల్కాజ్‌గిరి 11.00,1.15,7.35

Cinépolis ATTAPUR అత్తాపూర్ 11.00,4.30,7.35,10.40

ASIAN GPR MULTIPLEX KUKATPALLY ఎ/సి - 10.30,1.20,4.30,7.30

ASIAN CINEMAS ATTAPUR 10.45,1.40,4.25,7.25,10.40

ASIAN RADHIKA MOVIEPLEX KAPRA 10.50,1.35,7.30,10.40

ASIAN CINE SQUARE UPPAL 10.25,1.35,4.25,7.25,7.35,10.20

Cine Planet 10.30,1.20,4.15,7.30,10.20

MIRAJ CINEMAS - దిల్‌సుఖ్‌నగర్ 10.30,4.30,7.40,10.40

T² ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.00,6.15,9.15

MULTIPLEX BVK L.B.NAGAR 11.00,1.30,4.30,7.00,10.00

ASIAN CINEMAS 10.40,1.30,7.20,10.35

GEETHA ASIAN 10.30,1.40,4.30,7.30

SVC CINEMAS - కరీంనగర్ 11.00,7.45,10.40

S2 CINEMAS WARANGAL - వరంగల్ 9.30,10.25,1.25,4.30,7.35,10.40

సంధ్య 35 ఎ/సి -ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

మల్లిఖార్జున - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

SVC CINEMAS మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00AM,2.00PM

SVC CINEMAS సంగీత - రామచంద్రాపురం 11.30,2.30,6.30,9.30

కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

పద్మావతి కాంప్లెక్స్ ఎ/సి - కాచిగూడ 11.30,2.30

శివపార్వతి - కూకట్‌పల్లి 11.30,2.15,6.30,9.15

శ్రీరాములు - మూసాపేట 11.30,2.30,6.30,9.30

లక్ష్మీకళ - మూసాపేట 11.30,6.20,9.30

సినీటౌన్ - మియాపూర్ 11.00,2.30,6.00,9.30

శివ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 2.15,9.15

షా ఎ/సి - చింతల్ 11.30,2.15,6.30,9.15

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

మంజు - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

SVR శివశక్తి - కాప్రా 11.00,2.00,6.00,9.00

భుజంగ - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00

ఇంద్ర - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

లక్ష్మీకళ - అల్వాల్ 11.30,2.30,6.30,9.30

సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00

శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00

శ్రీకృష్ణ ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

సెలెక్ట్ - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00

విష్ణు - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15

గెలాక్సీ - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00

విజేత - బోరబండ 11.00,2.00,6.00,9.00

BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00

రామకృష్ణ - ఆబిడ్స్ 11.30,2.30,6.00,9.00

SV సినీస్క్వేర్ - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00

సాయిరాజా - ముషీరాబాద్ 11.30,2.30,6.00,9.00

మెట్రో - బహదూర్‌పుర 11.00,2.00,6.00,9.00

శ్రీప్రేమ - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00

కృష్ణ సినిమా - నాగారం 11.00,2.00,6.00,9.00

స్వప్న ఎ/సి - కాటేదాన్ 11.15,6.00,9.00

జగదాంబ - ఘట్‌కేసర్ 11.30,2.30,6.30,9.30

జ్యోతి - ఐడిఎ బొల్లారం 11.00,2.00,6.00,9.00

కృష్ణ సినిమా - ఆలియాబాద్ 11.15,2.15,6.15,9.15

మహేశ్వరి - మహేశ్వరం 11.00,2.00,6.00,9.00

వెంకటేశ్వర - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

శుక్రవారం నుండి

సాయిపూజ - సూరారం

శివరంజని డీలక్స్ - ఇస్నాపూర్

లక్ష్మి 70 ఎ/సి - శంషాబాద్

కబడ్డీ పోటీలో విజేతగా బజర్‌హత్నూర్ జట్టు


విజేతగా నిలిచిన జట్టు

కుభీర్: నిర్మల్ జిల్లా కుభీర్ మండల కేంద్రంలో శ్రీ కృష్ణజన్మాష్టమిని పురస్కరించుకుని సోమవారం రాత్రి హిందువాహిని ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ పోటీలో బజర్‌హత్నూర్ జట్టు విజేతగా నిలిచింది. మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలకు చెందిన మొత్తం పది జట్లు పాల్గొన్నాయి. ఈ పోటీలు రాత్రి 7 గంటల నుంచి 12 గంటల వరకు జరిగాయి. మొదటి విజేతకు రూ.2501, రెండవ విజేతకు రూ.1251 నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో హిందువాహిని నాయకులు మల్లేష్, యోగేష్, చ ంటి, నరేష్ రమాకాంత్, రవిలున్నారు.

'భీమన్న గుట్టపై కార్యాలయాలను నిర్మిస్తే ఊరుకునేది లేదు'

ఖానాపూర్: నిర్మల్ జిల్లాకు చెందిన ప్రభుత్వ కార్యాలయాలను జిల్లా కేంద్రానికి 5కిలో మీటర్లకు పైగా దూరంలో ఉన్న భీమన్న గుట్టపై నిర్మించేందుకు చేస్తున్న ప్రయత్నాలను ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని గోదావరి జలాల పరిరక్షణ కమిటీ రాష్ట్ర కార్యదర్శి రావుల రాంనాథ్ అన్నారు. నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండల కేంద్రంలోని విశ్రాంతి భవనంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మంత్రి తన కుటంబ సభ్యులు, అధికా ర పార్టీకి చెందిన కొంత మంది బిల్డర్ల లబ్ధి కో సమే గుట్టపై ప్రభుత్వ కార్యాల యాల నిర్మాణం చేపట్టేందుకు వ్యూహం పన్నుతున్నారన్నారు. ఇప్పటికైన ప్ర భుత్వం భీమన్న గుట్టపై తన వైఖరి మార్చుకోక పోతే బీజేపీ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిలో ఉద్యమం చేస్తామ న్నారు. ఇందులో భాగంగానే ఈ నెల 18న నిర్మల్ జిల్లా బంద్‌కు బీజేపీ పిలుపు నిచ్చిందన్నారు. ఈబంద్‌ను విజయవ ంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు తోకల బుచ్చన్న, సత్తన్న యాదవ్‌లు, మండలాధ్యక్షుడు పడాల రాజశేఖర్, జిల్లా నాయకులు కొరిపెల్లి శ్రావ ణ్, రాచకొండ సాగర్, ఆనంద్, మేస సతీష్, భవాని, నర్సయ్య, అల్లాడి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

'హిందువుల పండుగకు ఆంక్షలు విధించవద్దు'

మామడ: ప్రభుత్వం హిందువుల పండుగలపై ఆంక్షలు విధించడం సరైందికాదని గోదావరి కృష్ణనది జలాల రాష్ట్ర కన్వీనర్ రావుల రాంనాథ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం ఒక పక్క నిరుద్యోగులకు ఋణాలు ఇచ్చి వ్యాపారం చేసుకోకుండా పొట్ట కొట్టడం సరైంది కాదన్నారు. వినాయక చవితి దగ్గర ఉండటంతో డీజే నిర్వాహకులపై ఆంక్షలు విధించవద్దన్నారు. ఈ కార్యక్రమంలో కోడిచెర్ల లింగన్న, సాగర్, శ్రావణ్‌లు పాల్గొన్నారు.

నృత్యాలతో అలరించిన తీజ్ సంబరాలు


నృత్యాలు చేస్తున్న లంబాడీలు


గోధుమనారుబుట్టతో యువతులు

నార్నూర్: ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండలంలోని మహాగాం, తాడిహత్నూర్, బీంపూర్ గ్రామాల్లో లంబాడీ యువతులు తీజ్ నెత్తిన పెట్టుకొని సాంప్రదాయ నృత్యాలు మంగళవారం నిర్వహించారు. యువతులు, మహిళలు, ప్రత్యేక మొక్కులు మొక్కారు. జగదంబాదేవి, సేవాలాల్ మహారాజ్ ఆశీర్వచనలు ఉండాలని తీజ్ వేడుకలు జరుపుకోవడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా పెద్దలు తెలిపారు. అంతే కాకుండా ఆడపడుచుల పెళ్లిచూపులు, సంబంధాలు మెరుగు పడాలని, లంబాడీ సంస్కృతి సంప్రదాయాలను రక్షణలో తీజ్ సంబరాలను జరుపుకోవడం విశేషమని రాథోడ్ మధుకర్, రాథోడ్‌యశ్వంత్‌రావు, బి.జాలంసింగ్‌లు తెలిపారు.



కుంటాల హనుమాన్ ఆలయంలో కాగడ హారతిలో పాల్గొన్న భక్తులు

కుంటాలలో ఘనంగా కృష్ణాష్టమి

కుంటాల : నిర్మల్ జిల్లా కుంటాల మండలకేంద్రంలో మంగళవారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉదయం స్థానిక హనుమాన్ ఆలయంలో అభిషేకం, కాగడ హారతి, పూజలు చేశారు. అనంతరం శ్రీకృష్ణ చిత్రపటాన్ని ప్రత్యేక పల్లకిలో బాజాబజంత్రీల నడుమ ఊరేగించారు. అనంతరం ఉట్లు కొట్టే కార్యక్రమంలో యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అన్నదానం చేశారు. ఈ వేడుకలకు నర్సాపూర్, లోకేశ్వరం, భైంసా మండలవాసులతోపాటు మహారాష్ట్ర నుంచి సైతం పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. గ్రామంలోని ప్రాచీన శ్రీకృష్ణ ఆలయంలో సోమవారం రాత్రి నుంచి ప్రత్యేక భజనలు చేశారు. జాతరలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ఎస్సై యూనుస్ అహ్మద్ అలీ బందోబస్తు నిర్వహించారు.



కుంటాలలో ఉట్టి కొడుతున్న యువకులు

ముగిసిన తీజ్ మహోత్సవం

లింగాపూర్ : కుమరం భీం జిల్లా లింగాపూర్ మండలంలోని గిరిజన తండాల్లో తీజ్ ఉత్సవాలు మంగళవారం వైభవంగా ముగిశాయి. తొమ్మిది రోజుల పాటు లంబాడా సంప్రదాయాల ప్రకారం మామిడిపెల్లి, కొత్తపల్లి, లొద్దిగూడ, దాంపూర్ లంబాడీ తండాల్లో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పెళ్లి కాని యువతులు ఆటపాటల్లో మునిగి తేలారు.



లింగాపూర్‌లో తీజ్ ఉత్సవాల్లో పాల్గొన్న మహిళలు

శ్రీరాంపూర్‌లో స్వచ్ఛ్ పక్వాడ

● పాల్గొన్న జీఎం సుభాని

శ్రీరాంపూర్: స్వచ్ఛ్‌పక్వాడ కార్యక్రమాన్ని శ్రీరాంపూర్‌లో మంగళవారం జీఎం సుభాని ప్రారంభించారు. జీఎం కార్యాలయం పరిసర ప్రాంతాల్లో జీఎం స్వయంగా అధికారులతో కలిసి చెత్తచెదారాన్ని తొలగించారు. ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశానుసారం అన్ని ప్రభుత్వ రంగ సంస్థల్లో అమలవుతున్న స్వచ్ఛ్ పక్వాడను పబ్లిక్ రంగ సంస్థ సింగరేణిలో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నారు.

ఈ సందర్భంగా జీఎం సుభాని మాట్లాడుతూ బుధవారం నుంచి 19వరకు శ్రీరాంపూర్‌లోని అన్ని కాలనీలు, డిస్పెన్సరీలు, విద్యాసంస్థలు, కార్యాలయాలు, గనుల వద్ద స్వచ్ఛ్‌పక్వాడ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. శ్రీరాంపూర్‌ను పచ్చటి పట్టణంగా తీర్చిదిద్దడమే కాకుండా స్వచ్ఛమైన, పరిశుభ్రమైన ఏరియాగా రూపొందిస్తామన్నారు. కార్యక్రమంలో ఎస్ఓటూ జీఎం సత్యనారాయణ, డీజీఎం పర్సనల్ చిత్తరంజన్‌కుమార్, ఏజెంట్లు రాజేశ్వర్‌రెడ్డి, జాన్‌ఆనంద్, ఓసీపీ అధికారి కవీంద్ర, పర్యావరణ అధికారి వైకుంఠం, ఫారెస్టు అధికారి చంద్రమణి, సెక్యూరిటీ అధికారి షఫీ తదితరులు పాల్గొన్నారు.



వందన సమర్పణ చేస్తున్న దృశ్యం

'ఆంధ్రజ్యోతి'లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

నిజామాబాద్ జిల్లా డిచ్‌పల్లి మండలం ధర్మారం(బి) గ్రామంలో గల 'ఆంధ్రజ్యోతి' యూనిట్ కార్యాలయంలో మంగళవారం 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు సంబరంగా జరిగాయి. నిజామాబాద్ యూనిట్ ఎడిషన్ ఇన్‌చార్జ్ గుడ్ల సంజీవ్ కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ వేడుకల్లో నిజామాబాద్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ సంపత్‌రావు, ఏడీవీటీ ఇన్‌చార్జి రాజేశ్వర్, సబ్ ఎడిటర్లు ఎన్‌వీ రావు, ప్రభాకరరావు, ప్రింటర్ రవి, ఎడిటోరియల్ అసిస్టెంట్ రవి, స్టోర్స్ ఇన్‌చార్జి భూమేష్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



జెండాను ఆవిష్కరిస్తున్న ఎడిషన్ ఇన్‌చార్జ్ సంజీవ్ కుమార్

కొత్తగా 800 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్

● ప్రస్తుతం 1200 మెగావాట్ల ప్లాంటుకు అదనంగా ఏర్పాటుకు చర్యలు ● పెగడపల్లి సింగరేణి పవర్‌ప్లాంట్ ఈడీ సంజయ్‌కుమార్ సూర్

జైపూర్ : పెగడపల్లి శివారులోని సింగరేణి థర్మల్ పవర్ కార్పొరేషన్(ఎస్‌టీపీసీ) ఆవరణలో ప్రస్తుత 1200 మెగావాట్లకు అదనంగా మరో 800 మెగావాట్ల విద్యుదుత్పత్తి ప్లాంట్ ఏర్పాటుచేయనున్నట్లు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్(ఈడీ) సంజయ్‌కుమార్ సూర్ పేర్కొన్నారు. ప్లాంట్ ఆవరణలో మంగళవారం ఉదయం జీఎం రాజేశ్‌తో పాటు ఇతర అధికారులతో కలిసి 71వ స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్నారు.

జెండా ఆవిష్కరణ అనంతరం అధికారులు, ఉద్యోగులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రభుత్వ అనుమతులు పొందిన వెంటనే 800 మెగావాట్ల ప్లాంట్ పనులు ప్రారంభిస్తామన్నారు. 1200 మెగావాట్ల ప్లాంటును నిర్మించిన అనుభవంతో గడువులోగా పూర్తిచేస్తామన్నారు. గతంలో ప్లాంట్ నిర్మాణానికి ఇక్కడి అధికారయంత్రాంగం చిత్తశుద్ధితో పని చేసిందని గుర్తుచేసుకున్నారు. తెలంగాణ ప్రజల అవసరాల మేరకు ప్లాంట్ నుంచి 1200 మెగావాట్ల విద్యుత్‌ను రాష్ట్ర ప్రజల అవసరాలకు అందజేస్తున్నామని ఈడీ చెప్పారు. అధికారులు, ఉద్యోగులు, కార్మికులు అంకితభావంతో పనిచేయడం వల్లే లక్ష్యం మేరకు విద్యుత్‌ను ఉత్పత్తి చేయగలుగుతున్నామన్నారు. అనంతరం అధికారులతో కలిసి సైట్‌ఆఫీస్ కార్యాలయాల ఆవరణలో మొక్కలు నాటిన ఆయన, స్వచ్ఛభారత్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్లాంట్‌లో ఉత్తమ సేవలందించిన అధికారులు, ఉద్యోగులకు ఈడీ సంజయ్‌కుమార్ ప్రశంసాపత్రాలు అందజేశారు.



పవర్‌ప్లాంట్ ఆవరణలో జాతీయ జెండాకు వందనం సమర్పిస్తున్న ఈడీ సంజయ్‌కుమార్ సూర్, జీఎం రాజేశ్



జీఎం కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటి, పరిసరాలను పరిశుభ్రం చేస్తున్న ప్లాంట్ ఈడీ, జీఎం, అధికారులు

దేవాలయాల అభివృద్ధే ధ్యేయం

● మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి



ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న మంత్రి కుటుంబ సభ్యులు

సారంగాపూర్ : దేవాలయాల అభివృద్ధే తమ ధ్యేయమని గృహ, న్యాయ, దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి చెప్పారు. మంగళవారం నిర్మల్ జిల్లా సారంగపూర్ మండలంలోని అడెల్లి మహాపోచమ్మ దేవాలయం వద్ద నిర్మించిన పంప్ హౌజ్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అడెల్లి మహాపోచమ్మ ఆలయం వద్ద రూ. కోటితో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. బోథ్ నుంచి దేవాలయం వరకు రోడ్డు నిర్మాణ పనులు వెంటనే పూర్తి చేయనున్నట్లు చెప్పారు. పోచమ్మవద్దకు వచ్చే భక్తులకు తాగునీరందించేందుకు 2 లక్షల లీటర్ల సామర్థ్యంతో నీటిశుద్ధి ప్లాంట్ ఏర్పాటు చేశామన్నారు. రూ. 25 లక్షలతో అదనపు మరుగుదొడ్ల పనులు వెంటనే చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అంతకుముందు మంత్రి ఆలయంలో సతీసమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ రాజ్‌మహ్మద్, అడెల్లి మహాపోచమ్మ దేవాలయం చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ అప్పాల గణేశ్ చక్రవర్తి, ఎఫ్ఎస్‌సీఎస్ డైరక్టర్ రాంకిషన్ రెడ్డి, సర్పంచ్ దేవిశంకర్ మండల ఉపాధ్యక్షుడు సోమిరెడ్డి నారాయణ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాంరెడ్డి మాజీ అడెల్లి మహాపోచమ్మ దేవాలయం చైర్మన్‌లె మాదవ రావు, ఊట్ల రాజేశ్వర్, నాయకులు మధుకర్ రెడ్డి, మల్లేశ్‌తో పాటు ఆయా శాఖల అధికారులు ఉన్నారు.

త్రివర్ణ శోభితం

పాత జిల్లా పరిధిలో

మంగళవారం 71వ స్వాతంత్ర్య వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల, ఆసిఫాబాద్‌లో మంత్రులు జోగురామన్న, ఇంద్రకరణ్‌రెడ్డి, విప్ నల్లాల ఓదెలు, శాసనమండలి చైర్మన్ స్వామిగౌడ్ త్రివర్ణపతాకాలను ఆవిష్కరించి, వందనం సమర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను అలరించాయి. దేశభక్తిగేయాలపై విద్యార్థులు చేసిన నృత్యాలు, వివిధ శాఖలు ప్రదర్శించిన శకటాలు ఆకట్టుకున్నాయి. అనంతరం పలువురు లబ్ధిదారులకు ఆస్తులు, ఉత్తమ సేవలందించిన ప్రభుత్వోద్యోగులకు ప్రశాంసాపత్రాల పంపిణీ జరిగింది. మొత్తం మీద ఎటుచూసినా త్రివర్ణశోభ సంతరించుకోగా, ప్రతి ఒక్కరిలోనూ దేశభక్తి వెల్లివిరిసింది.

◆ ఆంధ్రజ్యోతి న్యూస్‌నెట్‌వర్క్

- పాత జిల్లా పరిధిలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు
- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు
- ఆకట్టుకున్న శకటాలు, స్టాళ్లు


ఆదిలాబాద్‌లో పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరిస్తున్న మంత్రి, కలెక్టర్, ఎస్పీ


నిర్మల్‌లో గౌరవ వందనం స్వీకరిస్తున్న మంత్రి అల్లోల


మంచిర్యాల: పోలీసుల గౌరవ వందనం స్వీకరిస్తున్న ప్రభుత్వ విప్ ఓదెలు , కలెక్టర్ కర్ణన్


కురంభీం: పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరిస్తున్న శాసనమండలి చైర్మన్ స్వామిగౌడ్, కలెక్టర్ చంపాలాల్


ఆదిలాబాద్‌లో సాంస్కృతిక కార్యక్రమాలను తిలకిస్తున్న మంత్రి జోగురామన్న తదితరులు


నిర్మల్‌లో సభా వేదికపై మంత్రి , కలెక్టర్, ఎస్పీ తదితరులు


మంచిర్యాల పరేడ్ గ్రౌండ్‌లో సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షిస్తున్న అతిథులు


కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో వేడుకలకు హాజరైన ప్రముఖులు


మంచిర్యాల పరేడ్ గ్రౌండ్‌లో హెల్మెట్‌లతో ప్రదర్శన ఇస్తున్న ఆర్‌టీఏ కార్యాలయ సిబ్బంది


కుమరంభీంలో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన


మంచిర్యాలలో జాతీయ జెండాలతో ఉన్న విద్యార్థులతో ఎస్ఐ సుమనారెడ్డి


నిర్మల్‌లో విద్యార్థుల నృత్య ప్రదర్శన


మంచిర్యాల పరేడ్ గ్రౌండ్‌లో నృత్యం చేస్తున్న విద్యార్థులు

కుమరంభీంలో నృత్యం చేస్తున్న విద్యార్థులు



ఆదిలాబాద్‌లో విద్యార్థి గుస్సాడి నృత్య ప్రదర్శన

కుమరంభీం జిల్లాలో చిన్నారి నృత్య ప్రదర్శన


ఆదిలాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో విద్యార్థుల నృత్య ప్రదర్శన


ఆదిలాబాద్‌లో హరితహారం శకటం


మంచిర్యాల పరేడ్ గ్రౌండ్‌లో అటవీశాఖ శకటం


నిర్మల్‌లో వైద్యారోగ్య శాఖ శకటం